RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :76 || హైదరాబాద్ || సోమవారం, ఏప్రిల్ 15, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## అంబేడ్కర్ జయంతి.. నివాళులర్పించిన సీఎం రేవంత్



హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## జగన్ భద్రతపై కీలక నిర్ణయాలు





విజయవాడ: ముఖ్యమంత్రి జగన్ భద్రత పై పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యారు. విజయవాడలో జగన్ పైన జరిగిన దాడి ఘటనతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏకంగా ముఖ్యమంత్రి పైనే దాడి చేయటంతో జాతీయ స్థాయిలో చర్చగా మారింది. ఎన్నికల సంఘం ఈ ఘటన పైన నివేదిక కోరింది. వీఐపీల భద్రతలో వైఫల్యం పైన పోలీసు అధికారుల పైన చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. ప్రాథమిక సమాచారంతో ఈసీకి పోలీసు అధికారులు నివేదిక అందించారు. జగన్ పైన విజయవాడలో జరిగిన దాడితో పోలీసు శాఖ అలర్ట్ అయింది. దాడి ఘటన పైన విచారణ ప్రారంభించింది. దీనికి సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. విచారణ జరుగుతుందని చెప్పిన అధికారులు...20 మందితో ప్రత్యేకంగా టీంలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ సమీపంలోని స్కూలు పైన నుంచి ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. చంద్రబాబు చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఈ దాడికి కారణమని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఏకంగా ముఖ్యమంత్రి పైన దాడి జరగటం ఏంటని ఎన్నికల సంఘం సీరియస్ అయింది. దీనికి సంబంధించి నివేదిక అందిన తరువాత అధికారుల పైన చర్యలు ఉంటాయని చెబుతున్నారు. ఇక నుంచి జగన్ పాల్గొనే ఎన్నికల ప్రచార సభలు..రోడ్ షోల పైన తాజాగా పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ ముఖ్యులకు సూచనలు చేసారు. బస్సు యాత్ర చేసే సమయంలో వంద మీటర్ల వరకు దూరం పాటించాలని సూచించారు. యాత్ర సమయంలో గజమాలలు, క్రేన్ ల ద్వారా అభినందనలు మినహాయించాలని పేర్కొన్నారు. బస్సు నుంచి ప్రచారం చేసే సమయంలో ఖచ్చితంగా బారికేడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా సభల సమయంలో ప్రజల మధ్యకు వెళ్తున్నారని..ఆ సమయంలో జాగ్రత్తలు అవసరమని సూచించినట్లు తెలుస్తోంది. ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నతాధికారులు నిర్దేశించారు.

## వైసీపీకి పక్కాగా ట్రాప్‌లోకి లాగేసిన షర్మిల !

రాజకీయంలో విజయం ఎక్కడ ఉంటుందంటే.. వారి ఎజెండాలోకి ఇతర పార్టీని లాగేసినప్పుడే వస్తుంది. వైఎస్ షర్మిల ఈ విషయంలో అన్న జగన్ మోహన్ రెడ్డిని మించిపోయారు.

వైఎస్ వివేకా హత్య కేసు కేంద్రంగా కడపలో.. రాష్ట్రంలో రాజకీయం మారిపోవాలని ఆమె వేసిన ట్రాప్ లో వైసీపీ పడిపోయింది. మేనత్తను దించి%ా% చెల్లెళ్లపై ఎటదురుదాడి చేయించడంతో నిండా కూరుకుపోయారు. ఇక ఈ రచ్చ ఆగదు. ప్రతీ ఆరోపణకూ వైసీపీ సమాధానం చెప్పాల్సిందే. కడపలో ప్రచారం చేసిన ప్రతీ సారి జగన్ కూడా నోరు విప్పాల్సిందే.

షర్మిల వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మొదటి అడుగులో అవినాష్ రెడ్డిని నేరుగా హంతకుడిగా అభివర్ణించారు. అలా అన్న తర్వాత అవినాష్ రెడ్డి మనిషి పుట్టుక పుట్టలేదని తిట్టారు. వెంటనే షర్మిల తనను వైఎస్ కు పుట్టలేదంటున్నారని రాజకీయ విమర్శలు చేశారు. తర్వాత కొంగు పట్టుకుని అడుగుతున్నా న్యాయం చేయలని ప్రజల్ని అడిగారు. అలా అడిగితే ప్రజలు కరిగిపోతారని అర్థమైన వెంటనే%ా% విమలారెడ్డిని రంగంలోకి దింపారు. కానీ షర్మిల వెంటనే కౌంటర్ ఇచ్చారు. ఈ బాధ అంతా ఎందుకని అవినాష్ రెడ్డిని మార్చాలని జగన్ అనుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. వెంటనే షర్మిల ఈ అంశంలోనూ జగన్ ఆలోచనలకు బ్రేక్ వేసేలా ప్లాన్ చేసుకున్నారు. మారుస్తున్నారంటే.. జగన్ రెడ్డి కూడా అవినాష్ రెడ్డినే హంతకుడని అంగీకరించినట్లే కదా అంటున్నారు.

## బీజేపీ మేనిఫెస్టో రిలీజ్.. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలివే..!

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో ఢిల్లీలోని జాతీయ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ మేనిఫెస్టోను రిలీజ్ చేశారు.

మోదీ గ్యారంటీ, 2047 నాటికి వికసిత్ భారత్ థీమ్‌తో దేశ ప్రగతి, యువత, మహిళలు, పేదలు, రైతులే అజెండాగా దీన్ని రూపొందించారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ తన రిజల్యూషన్ మేనిఫెస్టోను ఆదివారం (ఏప్రిల్ 14) విడుదల చేసింది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఇతర నేతలు పాల్గొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టో కోసం 2024 జనవరి 25న ప్రధాని మోదీ ప్రజల నుంచి సూచనలు కోరారు. ఆ తర్వాత పార్టీకి 15 లక్షలకు పైగా సూచనలు వచ్చాయి. నమో యాప్ ద్వారా 4 లక్షల మంది, వీడియో ద్వారా 11 లక్షల మంది తమ సలహాలను అందించారు. మార్చి 30న మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్‌నాథ్‌సింగ్‌ను అధ్యక్షుడిగా చేసి, 4 రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సహా 27 మంది సభ్యులను చేర్చారు.

ఈరోజు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి అని, ఆయనకు నివాళులు అర్పిస్తున్నామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఆయన సామాజిక న్యాయం కోసం పోరాడారని మనందరికీ తెలుసు. ఆయన బాటలోనే బీజేపీ సామాజిక న్యాయం కోసం ఎప్పుడూ పోరాడుతోందన్నారు.

బీజేపీ ఇచ్చిన హామీలివే..!

- ఉపాధి హామీ
- 2036లో ఒలింపిక్స్‌ను నిర్వహించడం
- 3 కోట్ల లఖ్‌పతి దీదీని తయారు చేయడం లక్ష్యం
- మహిళా రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు
- వ్యవసాయ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం
- మత్స్యకారుల కోసం పథకం
- ఇ-శ్రమ్ ద్వారా సంక్షేమ పథకం నుండి ప్రయోజనం పొందడం
- యోగా అధికారిక ధృవీకరణను అందించడం
- 2025 గిరిజన ప్రైడ్ ఇయర్
- ప్రతి రంగంలో %ాదీజ-ాజ-ాు%లకు గౌరవం
- గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌ని సృష్టించేందుకు సన్నాహాలు
- ప్రపంచ వ్యాప్తంగా రామాయణ మహోత్సవాలు
- అయోధ్య అభివృద్ధి
- వన్ నేషన్, వన్ ఎలక్షన్



- రైల్వేలో వెయిటింగ్ లిస్ట్ సమస్య లేకుండా చూడటం
- ఈశాన్య భారతదేశం అభివృద్ధి
- AI, సెమీకండక్టర్, అంతరిక్ష రంగంలో అభివృద్ధి

## రంగంలోకి అమెరికా.. ఇజ్రాయెల్‌కు ఇనుప కవచంలా ఉంటామన్న బైడెన్



ఇజ్రాయెల్ : ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దీంతో పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు ఉరుముతున్నాయి. ఇజ్రాయెల్‌కు రక్షణగా ఉంటామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తాజాగా ప్రకటించారు. "భీకర దాడులను ఎదుర్కొని శత్రువును ఓడించడంలో ఇజ్రాయెల్ అద్భుతమైన సామర్థ్యాన్ని చూపించిందని నేను నెతన్యాహుకు తెలిపాను. దీంతో శత్రువులు తనను ఏమీ చేయలేరని వెల్లడించినట్లైంది. మేం ఇజ్రాయెల్‌కు ఉక్కుకవచంలా ఉండటానికి కట్టుబడి ఉన్నాం. ఇరాన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేయడానికి సాయం చేశాం. మా సైనికులు అసాధారణ నైపుణ్యాలను ప్రదర్శించారు. భవిష్యత్తులో కూడా దీనిని కొనసాగిస్తాం. ఈ దాడులను నేను ఖండిస్తున్నాను' అని పేర్కొన్నారు. అంతకు ముందే.. ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో టెలిఫోన్‌లో మాట్లాడారు. దీంతోపాటు జీ7 దేశాధినేతలతో కూడా బైడెన్ సంభాషించనున్నారు. ఇరాన్ దాడిపై సమన్వయంతో దౌత్యమార్గంలో స్పందించే అంశంపై చర్చించే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ నేతలతో తన బృంద సభ్యులు టచ్‌లో ఉంటారని పేర్కొన్నారు.

ఇరాన్ దాదాపు 300 డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ పేర్కొంది. వాటిల్లో అతి స్వల్ప సంఖ్యలో మాత్రమే తమ భూభాగాన్ని తాకాయని వెల్లడించింది. ఈ దాడిలో దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఐడీఎఫ్ స్థావరం తీవ్రంగా దెబ్బతినగా.. ఒక వ్యక్తి గాయపడ్డాడు. ఇరాన్ తన భూభాగంపై నుంచి నేరుగా ఇజ్రాయెల్‌పై దాడి చేయడం ఇదే తొలిసారి.

తాజాగా ఇరాన్ దాడిపై ఐరాసలో ఆ దేశ శాశ్వత ప్రతినిధి అమీర్ సయీద్ ఇర్వానీ మాట్లాడుతూ "అవసరమైన ప్రతిసారి మాకు ఉన్న ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటాం. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఏదైనా సైనిక దుస్సాహసానికి పాల్పడితే ఈ సారి స్పందన మరింత బలంగా ఉంటుంది" అని హెచ్చరించారు.

70కిపైగా డ్రోన్లను కూల్చేసిన అమెరికా..

అమెరికా దళాలు ఇరాన్ ప్రయోగించిన దాదాపు 70కిపైగా డ్రోన్లు, మూడు బాలిస్టిక్ క్షిపణులను కూల్చివేశాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారులు ధ్రువీకరించారు. మధ్యధరా సముద్రంలోని తమ యుద్ధ నౌకలు స్పందించాయని పేర్కొన్నారు. ఇరాన్ మొత్తం 100కుపైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు......



కొమురవెల్లి ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. నిజం కూడా ప్రతిరోజు ప్రచార%శీ% లో ఉండాలి. లేదంటే అబద్ధం నిజంగా దేశాన్నే కాదు. ప్రపంచాన్ని నాశనం చేస్తుంది . అనే నినాదంతో భారత రాజ్యాంగ ప్రజాలపట్ల స్పూర్తి ని చేకూర్చి ప్రజలలో చైతన్యాన్ని పెంపొందించాడు . అంటూరనితనం , వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి , అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్పూర్తి ప్రధాత డాక్టర్ . బి .ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకు పునరంకితమవుదాం , కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో పలువురు ముఖ్య నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.సి జిల్లా అధ్యక్షులు కందురి ఐలయ్య ,నాగపూరి మురళి , యస్.సి ,యస్.టి మైనారిటీ అధ్యక్షుడు కంకణాల మల్లేశం , రజక సంఘ%శీ% అధ్యక్షుడు మహిపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు



ఊరుకొండ ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగం ద్వారా బడుగు,బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని .భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని ఉరుకొండ మండలంలో. ఊరుకొండ. ఊరుకొండ పేట. జగినాలపల్లి.ఇప్పపాడు. రాచలపల్లి. నర్సంపల్లి.గున్న గుండ్లపల్లి. మాదారం.గుడి గాని పల్లి. రేవెల్లి. రామ్ రెడ్డి పల్లి. ముచ్చర్ల పల్లి . బొమ్మ రాసి పల్లి. గ్రామాలలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. మండల. జిల్లా.గ్రామ. నాయకులు.కార్యకర్తలతో. గ్రామ పెద్దలు యువకులు.కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళి: కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి,



కరీంనగర్, ఏప్రిల్14(వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్లోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి ఆదివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నతానియల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, డీఆర్డీఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ కొత్తపల్లి తహసీల్దార్లు ఎం రమేశ్, నవీన్ కుమార్, రాజేశ్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరికలు



కుకునూర్ పల్లి 14ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):కుకునూరుపల్లి మండలం పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్, బి జె పి, బి ఎస్ పి కార్యకర్తలు మరియు గ్రామ మాజీ సర్పంచ్ కోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుర్రం మహేందర్, వార్డ్ మెంబర్ రాగం ఐలయ్య,రాసం కర్ణకార్,రాగం శ్రీనివాస్,చిర్ల పర్శరాములు,కుక్కల కనకయ్య,క్యాసర్ల గణేష్,గుర్రం కనకయ్య,భక్కొల్ల రాజు,చాకలి శ్రీహరి,రంగ రాము, వొట్టేల కనకయ్య,ఇబ్రహీం,సయ్యద్, క్యాసర్ల కుమార్, ముల్క ఎల్లేష్, దబ్బేట నర్సయ్య తదితర వంద కుటుంబాలు కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ మేనిఫెస్టో పథకాల పట్ల ఆకర్షితులు అయి గజ్వేల్ మాజీ ఎం ఎల్ ఏ నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# ఖమ్మంలో కమలం గెలుపు ఖాయం



ఖమ్మం ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఖమ్మం లో జరిగిన బూతు లెవెల్ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర బిజెపి వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ కమలం నేతలకు ఆయన దిశా నిర్దేశం చేశారు.

దేశంలో మోడీ ప్రభంజనం బలంగా ఉందనీ, తెలంగాణలో గెలిచే 12 సీట్లలో ఖమ్మం కూడా ఉందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ చెప్పారు.

ఖమ్మం పట్టణ శివార్లలో జరిగిన పార్లమెంటు బూత్ సమ్మేళనానికి శనివారం అభయ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఖమ్మంలో ఈ సారి కమల వికాసం ఖాయమన్న ఒక్క మాట చెప్పడానికే ఇక్కడకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన రెండున్నర వేల మంది బూత్ కార్యకర్తల చప్పట్ల మధ్య ఆయన ప్రసంగించారు. అప్పటి ముఖ్యమంత్రి కే సీ ఆర్ ను, ఇప్పటి సీ ఎం రేవంత్ రెడ్డి ని కామారెడ్డిలో ఓడించిన కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ – హైదరాబాద్ లో మాధవీలత తో పాటు ఖమ్మంలో వినోద్ రావు కూడా బీజేపీ విజేతల జాబితాలో ఉంటారని చెప్పారు. బూత్ కార్యకర్తలు తమ కోసం తాము రాజకీయాలు చేయాలని, పార్టీకి సేవ చేస్తున్నట్లు భావించకుండా కష్టపడాలని హితవు పలికారు. ఇప్పుడు కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి అవకాశాలు వస్తాయని చెప్పారు. జనానికి ఎల్లప్పుడూ అండగా ఉంటే, ప్రజల మధ్యనే ఉంటే వారే ప్రేమతో ఆదరిస్తారని చెప్పారు. పార్టీ కార్యకర్తలు పెట్టిన భిక్షే తన ఎం ఎల్ ఏ పదవని చెప్పారు.

ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రసంగిస్తూ–ప్రతి కార్యకర్త మోడీ సైనికుడిగా గట్టిగా పనిచేసి ఆయన కోరుకున్న 400 సీట్లలో ఖమ్మాన్ని చేర్చాలని కోరారు. వచ్చే 30 రోజులు ప్రతి కార్యకర్త శ్రమించి తనను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ– కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఘోరంగా విఫలమయిందని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల ఉసురు ఆయనకు తగులుతుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు నాయకులు ఈ సందర్భంగా పార్టీలో చేరారు.ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ విస్తృత కార్యకర్తల సమావేశంలో మార్తినేని ధర్మారావు (క్లస్టర్ ఇంచార్జ్), శ్రీకాంత్ (పార్లమెంట్ ప్రభారీ), కొండపల్లి శ్రీధర్ రెడ్డి (రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు), గల్లా సత్యనారాయణ (భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు), శ్యాం రాథోడ్ (కార్యదర్శి) రంగా కిరణ్ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు) కూడా ప్రసంగించారు. అసెంబ్లీ కన్వీనర్లు, మోర్చాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నాకు చదువుకోవాలనే కోరిక ఉన్నా చదవలేక పోయా...



మధిర, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):తనకు బాగా చదువుకోవాలని కోరిక ఉన్నా చదవలేక పోయానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆవేదనగా చెప్పారు. అందుకే తాను చదువుకోలేక పోయినా, ఇప్పటి తరం పిల్లలు ఆర్థిక సమస్యల వల్ల వారి చదువు ఆగిపోవద్దనే ఉన్నతాశయంతో తాను ఎందరో విద్యార్థుల చదువుకు తాను ఆర్థిక సహాయం అందిస్తున్నానని నామ పేర్కొన్నారు. శనివారం

మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో నామ పాల్గొని ప్రసంగించారు. నామ పార్లమెంటు గ్రంథాలయం ఛైర్మన్ గా దాన్ని బాగా తీర్చిదిద్దారని, దేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతులతో కూడిన పుస్తకాలను రప్పించి పార్లమెంటు లైబ్రరీలో అందుబాటులో ఉంచారని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. తాము నామ ఆహ్వానం మేర ఢిల్లీ వెళ్లి నామ గారు పార్లమెంటు లైబ్రరీని అభివృద్ధి చేసిన వైనాన్ని తాము స్వయంగా చూశామని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు.

**నేను గొడ్లకు పోవాల్సి వచ్చింది...**

"నేను డిగ్రీ డిస్ కంటిన్యూ చేశాను, డిగ్రీ చేయలే... ఇంటర్ మీడియెట్ పాసయ్యాను. అంతే మా నాన్న చెప్పిండు మా నాన్న రైతు. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, ఒకరు గొడ్ల జీతగాడు ఉంటాడు ప్రతీ సంవత్సరం 8వతరగతి పాసైనప్పుడు నాకు 19 సంవత్సరాలే. బాలశిక్ష కూడా చదివినా, రెండు సంవత్సరాలు రెండేసి తరగతులు పాసయ్యాను. తర్వాత 5వ సంవత్సరం తీసుకుపోయి గవర్నమెంట్ స్కూలులో వేసింద్రు...నా ఖర్మ కాలి ఆ సంవత్సరం గొడ్ల జీతగాడు దొరకలా. నీవు గొడ్లకు పోవాల్సిందే అని మా నాన్న చెప్పిండు.,అంతే నాన్న వాక్కు వేదవాక్కు. వయసు 13 సంవత్సరాలు 20, 25 ఎకరాల భూమి ఉంది కాని గొడ్ల జీతగాడు దొరకలా...గొడ్లకాడికి వెళ్లాను. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, మధ్యతరగతి కుటుంబం ఇబ్బందేమీ లేదు కానీ గొడ్లకు వెళ్లడం మొదలు పెట్టినా....బీడు భూములు అక్కడ చేసేదేమీ లేదు...ఒక రోజు ఆలోచించి 11 సంవత్సరాలకే ఇంట్లో నాన్నకు చెప్పకుండా ఇంట్లో నుంచి పారిపోయాను. చదవాలని కోరిక ఉన్నా చదవలేక పోయినా అదొక చరిత్ర...అలా కష్టపడి ఉన్నత స్థానానికి ఎదిగాను. నా జీవిత చరిత్ర ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం కావాలి" అని నామ నాగేశ్వరరావు వివరించారు.

**ఓటర్లు కాంగ్రెస్ పాలకులను నిలదీయాలి**

మీరు ఓటర్లను అడగండి రైతుబంధు 15వేల రూపాయలు ఇచ్చి ఓటు అడుగు అని కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నామ కార్యకర్తలకు సూచించారు. కల్యాణ లక్ష్మీ తులం బంగారం అడగండి గ్యారంటీల మీద అడగండి ఏ బూత్ ఆ బూత్ బూత్ కమిటీ, గ్రామ నాయకులు ఓటర్ల వద్దకు వెళ్లి గ్యారంటీలను అమలు చేయలేదని సర్కారు గురించి వివరించి చెప్పాలని నామ నాగేశ్వరరావు ఉద్వేగంగా కార్యకర్తలను ఉద్దేశించి కోరారు. కేసీఆర్ గారికి అండగా ఉండాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తల బలంతో ఖమ్మం జిల్లా చరిత్రను తిరగరాయాలని నామ కార్యకర్తలను కోరారు.

**జాతీయ రహదారులను నిర్మించా...**

ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో నేను పార్లమెంటుకు వెళ్లా, నేను ఖమ్మం జిల్లా అభివృద్ధి గురించి, తెలంగాణ గురించి తాను ఆలోచిస్తానని నామ చెప్పారు. తాను ఎంపీ కాకముందు ఖమ్మం జిల్లాలో ఒక్క హైవే లేదని, కానీ తాను ఎంపీ అయ్యాక తాను రాసిన లేఖలు, పార్లమెంటులో చేసిన పోరాటంతోనే జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి పోరాడి జాతీయ రహదారులను నిర్మించానని నామ పేర్కొన్నారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ, జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంకా మల్లయ్య, గద్దం వెంకటేశ్వర్లు, అనంతరెడ్డి, ఎర్ర వెంకన్న, తోట ధర్మ, కొమ్మూరి స్వాతి, వీరారెడ్డి, భిక్షం, కోడే బాబు, పర్సా సీతారామయ్య, పంది శ్రీను, రాజా సహ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



చింతలమానేపల్లి, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) మండలంలోని అన్ని గ్రామాలలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల గ్రామ అధ్యక్షులు జెండాను ఎగురవేసి జయంతి వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్జవెల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడుతూ... అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 మధ్యప్రదేశ్లోనీ మోవ్ లో ఒక దళిత మహార్ కుటుంబంలో జన్మించారని. అంబేద్కర్ను భారత రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారనీ, అంబేద్కర్ భారతదేశానికి తొలి న్యాయ మంత్రిగా వ్యవహరించారని, వివిధ చట్టాలను సంస్కరణలను, రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షులుగా వ్యవహరించి విదేశాల్లో ఎకనామిక్స్ డాక్టరేట్ పట్టా పొందిన మొదటి భారతీయుడిగాను, అతని తరంలో అత్యంత విద్యా వంతులైన భారతీయులలో ఒకరిగా నిలిచారని అంటరానితనాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తరిమి కొట్టడని ఆయన ఒక్కరి వాడు కాదని అందరివాడని గుర్తు చేశారు. ఈ జెండా ఆవిష్కరణ లో ఎంపీటీసీ కల్పన రంగన్న, డోకే రాజన్న, బింకరి నారాయణ, చౌదరి హరి, నాయిని సురేష్ ,నీకాడి గణేష్, నాయిని భీమయ్య, తిరుపతి, శ్రీనివాస్, నారాయణ, లక్ష్మి నారాయణ, సుధాకర్, వెంకటేష్, అధ్యక్షులు గోమసే అశోక్, ఉపాధ్యక్షులు దుర్గం బాపూరావు, కోశాధికారి కుమ్మరి ప్రవీణ్, సలహాదారులు మౌల్కర్ శంకర్, సాలయ్య, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

**. అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం. సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి.**



కరీంనగర్, ఏప్రిల్14(వుదయం ప్రతినిధి)ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని స్థానిక కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొన సాధిద్దామని, భారత రాజ్యాంగన్ని పరిరక్షించుకుందామని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుందని 400 సీట్లు గెలిచి రాజ్యాంగాన్ని మార్చుతామని పగటి కలలు కంటున్నారని ప్రజలు ఐక్యతతో మతోన్మాద బీజేపీని ఓడించాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల,మత బేధాలు లేకుండా మానవ హక్కుల కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయులని, భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన సేవలను కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మతోన్మాద బిజెపి పైన ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఐక్యంగా పోరాడి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి పి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి,గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్, నాయకులు జి.తిరుపతి నవీన్ వంశీ శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్



సత్తుపల్లి ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండలం అంబేద్కర్ నగర్ లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్లూరు పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి , మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ ముప్పా విజయ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



కుకునూర్ పల్లి 14ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):ఈరోజు కుకునూర్ పల్లి మండలం లకుడారం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో అంబేద్కర్ యూత్ అసోసియన్ వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య ఎక్స్ సర్పంచ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ మన భారతదేశ ప్రజలందరం అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని కులాలు మతాలు బేధాలు చూడకుండా అందరం అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండాలని ఆయన తీసుకొచ్చినటువంటి చట్టాలను ప్రజలందరం సద్విని చేసుకొని రాజకీయంగా గాని ఉద్యోగాలలో గాని ముందుండాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎం పి టీ సి ల ఫోరమ్ అధ్యక్షులు దేవి రవీందర్, కాంగ్రెస్ నాయకులు కంకణాల మాల్లేశం, నాగపూరి మురళి, బి ఆర్ ఎస్ అధ్యక్షులు కంకణాల మల్లేశం, బి జె పి నాయకులు గట్టు అనిల్, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు వివిధ రాజకీయ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక



లింగాల ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా లింగాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం లింగాల మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలస్వామి, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ తదితర కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల బిజెపి అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం



హైదరాబాద్,ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి): సమ సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు యాదగిరి సలేశ్వరం అన్నారు. ఆదివారం

ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న సర్వసమానత్వానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి, భారతరత్న గౌ?? శ్రీ. డా?? బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా అప్పాయి పల్లి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పాతుకపోయినా వివక్షతను రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన చూపిన బాటలో పయనిస్తూ సమాజంలో అంతరాన్ని రూపుమాపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం,మాజీ సర్పంచ్ %ఖ% రవీందర్ నాయక్, గోవర్ధన్ చారి ,రమేష్ ,శ్రీశైలం, శేషు, శేఖర్ ,తులసిరామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ లో ఘనంగా బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మేడిపల్లి ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీనియర్ సంపాదకులు సిద్ధాగోని. సుదర్శన్ గౌడ్, బండారి రవీందర్, మహమ్మద్ షబ్బీర్ అలీ, మహదేవ్ ప్రసాద్ రాజు, భానుచందర్ లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సంపాదకులు సిద్ధగోని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ....భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు,

ఈ సందర్భంగా సీనియర్ సంపాదకులు బండారి రవీందర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ రచయిత, అణగారిన వర్గాలలో సాంఘిక, రాజకీయ, నిత్య సమరశీలి బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు.

ఈ కార్యక్రమం లో నాగరాజు, చింటూ, సీనియర్ జర్నలిస్ట్ యార్వ. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్

–ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి,దళిత రత్న, డాక్టర్ తగిలి అరుణ్ కుమార్



లింగాల ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): ప్రపంచమే గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి, దళిత రత్న, డాక్టర్ తగిలి అరుణ్ కుమార్ అన్నారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు సామ బాలస్వామి,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బాలాజీ ఆధ్వర్యంలో అంబేద్కర్ యొక్క 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...

ఏప్రిల్ 14 భారత దేశంలో ఒక గొప్ప పండగ రోజు అనీ,ప్రతి భారతీయుడు అంబేద్కర్ జన్మ దినాన్ని ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు నల్లగొండ శ్రీనివాసులు అన్నారు.అంబేద్కర్ ఏ ఒక్క కులానికో చెందిన వాడు కాదని,అంబేద్కర్ అందరి వాడని,యువత అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ముందుకు రావాలని అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బాలాజీ అన్నారు.భారత దేశ ప్రజలకు స్వేచ్ఛ,సమానత్వం, విద్యా హక్కు,ఓటు హక్కును కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అనీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు సామ బాలస్వామి అన్నారు.అంబేద్కర్ యొక్క ఆశయం బడుగు బలహీనర్గాలు రాజ్యాధికారం సాధించినప్పుడే ఆయన ఆశయం నెరవేరుతుంది అనీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు.అంబేద్కర్ జయంతి వేడుకలను పార్టీలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకోవాలని అంబేద్కర్ పేరు ను ఏ పార్టీ కూడా స్వార్థం కోసం వాడుకోవద్దని లింగాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త నాగేశ్వర రావు అన్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క సేవలను,

ఆశయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో లింగాల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య,ఉపాధ్యాయులు మల్లీ పరమేశ్,కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షులు ఇందిరమ్మ, పట్టణ అధ్యక్షురాలు విజయ లక్ష్మి,బిఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు తగిలి అలివేల,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి అశోక్,ఉపాధ్యక్షులు గద్ద బాలరాజు,కార్యదర్శులు గట్టు కురుమయ్య,తగిలి కృష్ణ,అంబేద్కర్ సంఘం మండల నాయకులు గద్ద పార్వతయ్య ,తగిలి శివ, మన్నెం రాము,నాయకపు వీరాస్వామి, మన తెలంగాణ రిపోర్టర్ అశోక్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ గోపి నాయక్,పూజారి భాస్కర్,కావేటి తరుణ్, వెంకట్ నాయక్,ముక్తార్, గద్ద బాలకృష్ణ,నల్లగొండ పెంటయ్య,బళ్ళారి తిరుపతయ్య, ఎం.ఎ భారి, లింగస్వామి,నాగరాజు,రవి, హఫీజ్,చింత కృష్ణయ్య,తగిలి నరసింహ, చిత్తూరు పందరి నాథ్,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన సీఐ-రవి కుమార్.



బయ్యారం ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 న జరుపుకోవడం ఆనవాయితీ.మండల కేంద్రంలో బయ్యారం మండలంలో స్థానిక పోలీసు స్టేషన్ లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు గార్ల–బయ్యారం సీఐ రవికుమార్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ1891 జన్మించిన అంబేద్కర్ భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పి మాత్రమే కాదు,స్వతంత్ర భారతదేశానికి మొదటి న్యాయ మంత్రి, న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త మరియు సంఘ సంస్కర్త.అంటరాని వారిపై వివక్షను రూపుమాపడానికి, స్త్రీలు,కార్మికుల హక్కుల కోసం పోరాడటానికి తన జీవితాన్ని అంకితం చేశాడు.అందుకే ఆయన జన్మదినాన్ని 'సమానత్వ దినోత్సవం' అని కూడా అంటారు. ఈ సంవత్సరం,అంబేద్కర్ జయంతి 2024 బాబా షేబ్ యొక్క 133వ పుట్టినరోజును సూచిస్తుంది,మరియు భారతదేశం అంతటా ప్రభుత్వ సెలవుదినం,దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద ఊరేగింపులు, కమ్యూనిటీ సమావేశాలు,నివాళులర్పించడం వంటి అనేక కార్యక్రమాలతో గుర్తించబడుతుంది. భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పిగా డాక్టర్ అంబేద్కర్ పాత్రను కీర్తించారు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను సమర్థించే రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తారు, సాంఘిక వివక్షకు వ్యతిరేకంగా ఆయన కనికరంలేని పోరాటం ,అణగారిన కులాల హక్కుల కోసం ఆయన చేసిన న్యాయవాదం భారతదేశంలో విధానాలు మరియు సామాజిక సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాయి. విద్యా న్యాయవాది పరివర్తన సాధనంగా విద్యపై డాక్టర్ అంబేద్కర్ యొక్క విశ్వాసం జ్ఞాపకం ఉంది, సామాజిక , ఆర్థిక చైతన్యాన్ని సాధించడానికి జ్ఞాన సాధనను ప్రోత్సహిస్తుంది, అసమానత సమస్యలను ప్రస్తావించే అతని ప్రభావవంతమైన రచనలతో పాటు విదేశాలలో అతని విద్యావిషయక సాధనలు , ఆర్థిక శాస్త్ర రంగానికి ఆయన చేసిన కృషి గుర్తించబడింది.సమానత్వం పాటించడం ఈ రోజు సమానత్వ వేడుకగా గుర్తించబడింది, వివక్ష లేని సమాజం గురించి డాక్టర్ అంబేద్కర్ యొక్క దృక్పథాన్ని ప్రోత్సహించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ప్రగతికి స్ఫూర్తి డాక్టర్ అంబేద్కర్ వారసత్వం స్ఫూర్తిదాయకంగా పనిచేస్తుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై,ఎస్ ఐ మౌలానా,పోలీసు సిబ్బంది రమేష్, అనిల్, పాపారావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల సిగ్నల్ గడ్డ, పాతబజార్, బూరెడ్డి పల్లి లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





జడ్చర్ల ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఎమ్మెల్యేనయ్యా..

- పార్టీలకతీతంగా జడ్చర్ల అభివృద్ధికి సహకరించండి
- విద్య, వైద్యానికి ప్రాధాన్యత
- చదువుతోనే భవిష్యత్తు..

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

జడ్చర్ల లోనే అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన 134వ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...

పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే మన బతుకులు, భవిష్యత్తుతో మారుతుందన్నారు. ప్రస్తుతం కూడా కిలోమీటర్ల మేర పిల్లలు నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లడం, కనీసం చొక్కా, చెప్పులు కూడా లేకుండా విద్యను అభ్యసించడం చాలా బాధ కలిగించిందన్నారు.

ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు అందరం పార్టీలకతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దళితవాడలో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తన సొంత గ్రామం రంగారెడ్డిగూడెం లో రూ.30 లక్షలతోవంద శాతం సిసి రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా అయ్యి కేవలం నాలుగు నెలల అయిందని ఇప్పుడే మార్పు మొదలైంది అన్నారు. కొట్లాటలు, ద్వేషాలు ఈర్షలకు ఎవరు పోవద్దని కలిసికట్టుగా ప్రశాంతంగా జడ్చర్లను అభివృద్ధి చేసుకుందామన్నారు. %జూ=% కార్యకలాపాలతో పాఠశాలలో మౌలిక వసతులతో పాటు డిజిటల్ విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులు కూడా ఆంగ్ల విద్యపై ఫోకస్ పెంచాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ కింద కావాల్సిన నిధులకు సంబంధించి అందరూ కలిసి నివేదిక తయారు చేయాలని తదనంతరం నిధులు సమకూర్చే ప్రయత్నం చేసుకుందామన్నారు.

# ఇమ్ముల్ నర్వ గ్రామంలో ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలుబి



హైదరాబాద్,ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి): అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మహబూబ్నగర్ జిల్లా గ్రంథాల మాజీ చైర్మన్ ఆగిరి రవి కుమార్ గుప్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆదివారం కొత్తూరు మండల పరిధిలో ఇమ్ముల్ నర్వ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభ లింగం నాయక్, మాస్టర్ ఆంజనేయులు, కొర్ర రవి వై బాబు ముదిరాజ్, సయ్యద్ సిరాజ్, ప్రేమ్ నాయక్, కుమార్ నాయక్, జంగయ్య, గ్రామస్తులు అంగన్వాడి టీచర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలకేంద్రంలో అంబేద్కర్ 133 జయంతి ఉత్సవాలను ఆదివారం అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు కుల సంఘాలు మాట్లాడుతూ డా. బి అర్ అంబేద్కర్ ప్రపంచ మెదవని మన దేశానికి గొప్పా రాజ్యాంగాన్ని అందించారని దేశానికి దిశా నిర్దేశం చూపిన మహాత్ముడని కొనియాడారు అంబేద్కర్ ను ఐక్య రాజ్య సమితి అంబేద్కర్ జయంతి నీ జరుపుకుంటుదని అంబేద్కర్ జ్ఞానాన్ని గుర్తించి ప్రపంచం లో నే పేరుగాంచిన మొదటి మేధవని పేర్కొన్నారు అంటరాని తనని జయించి అవరోధాలను అధిగమించి అన్నీ వర్గాల వారికీ ముందు బాట వేశారని తెలిపారు. గొప్పా రాజ్యాంగ నిర్మాత నేటి తరానికి ముందు బాట వేసి అన్నీ వర్గాల వారి కోసం రాజ్యాంగాన్ని అందించారని పేర్కొన్నారు,అంబేద్కర్ అంటే ఓ జ్ఞాన శిఖరం అంటే ఓ జ్ఞాన యుద్ధం ప్రపంచాన్ని చదువుతోటే ప్రపంచాన్ని జయించవచ్చు అని ఆనాడు మహనీయులు బాబా సాహెబ్ నిరూపించడం జరిగిందని అట్టి మహనీయుని బాటలో బహుజనులంతా ముందుకు సాగాలని భవిష్యత్ కార్యక్రమం వేసుకోవాలని తెలియజేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మహాదేవపూర్ సమితి మాజీ ప్రెసిడెంట్ గోమాస ప్రేమానందం బిసి జాతీయ సంఘం నాయకులు పంతకాని శ్రీనివాస్, విశ్రాంతి ఉద్యోగస్తులు కడప రాజయ్య, అంకన్న ,నల్లబుగా ధర్మయ్య దుర్గం పోశం రామ్మూర్తి.ఆకుల శ్రీధర్ కల్నేని రాములు పిడుగు బాపు మెరుగు పెద్ద సమ్మయ్య సముద్రాల తిరుపతి వేమునూరు వెంక రెడ్డి మంథని రవితేజ చింతకుంట సదానందం బుర్రి శివరాజు, రమేష్ వివిధ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు,

# చలివేంద్రం కేంద్రాన్నిప్రారంభించిన. కేతపల్లి ఎంపీపీ పేరుమళ్ళ శేఖర్



కేతపల్లి ఏప్రిల్ 14 (వుదయం విలేకరి) కేతపల్లి మండలం ఉప్పల్ పహాడ్ స్టేజ్ దగ్గర మన ప్రాణదాతల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన. కేతపల్లి ఎంపీపీ పేరుమళ్ళ శేఖర్ ఉదయం 9 గంటలకు ఉప్పలపహాడ్ బస్టాండ్ దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి సందర్భముగా మన ప్రాణ దాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం ఓపెనింగ్ కార్యక్రమం కేతేపల్లి మండల ఎంపీపీ పెరమల్ల శేఖర్ ఓపెన్ చేసి, ఈ వేసవి కాలంలో ఎవరు కూడా నీరు దొరకక ఇబ్బంది పడకూడదు అనే సదుద్దేశంతో ప్రాణ దాతలు ఫౌండేషన్ తరుపున ఏర్పాటు చేసిన చలి వేంద్రం ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే ఫౌండేషన్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమములో. వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్, ఎంపిటిసి బొజ్జ సుందర్, కత్తుల వీరు, మాజీ ఎంపిటిసి మట్టి సాల్మన్, మేరుగుమల్ల బిక్షం, మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్,గొట్టెముక్కుల సతీష్ రెడ్డి, సర్పంచ్ ఎడ్ల రమేష్ కీర్తిసత్యనారాయణ, తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరెడ్డి సుమన్ రెడ్డి సర్పంచ్ సోమసాని వెంకట్ రెడ్డి,సంతోష్, మునా అశోక్ లకపాక రాజు,జానకిరాములు హరీష్,శేషు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా డా బి ఆర్. అంబేద్కర్ జయంతి.



అనంతపురం, ఏప్రిల్ 14 : ( వుదయం ప్రతినిధి ) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి అధ్యక్షతన కార్యాలయం నందు డా బి ఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్బంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ,

ఈ సందర్బంగా మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ గారు చిన్న వయసు నుండే ఎన్నో ఇబ్బందులు. ఎదుర్కొని. ఉన్నత చదువులు చదువుకొని. ఈ ప్రపంచంలో నే గొప్ప మేధావిగా గుర్తింపు పొందడమే కాకుండా ఎంతో కష్టించి మన దేశానికీ రాజ్యాంగము రచించి. రాజ్యాంగ నిర్మాతగా గుర్తింపు పొందాడని అలాగే అనేక రకాలుగా దేశానికీ సేవ చేసాడని , ముక్యంగా సామజిక న్యాయం కోసం తన జీవితాంతము కృషి చేసాడని. కొనియాడారు. ఈ కార్యక్రమంలో. ప్రోగ్రాం అధికారి డా సుజాత , జిల్లా కుష్ఠ మరియు టీబీ. ఎయిడ్స్ అధికారి డా అనుపమ జేమ్స్ ,కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు , కార్యాలయ సూపరిండేంట్స్ విజయభాస్కర్ రెడ్డి , శ్రీనివాసులు , డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్ ,లక్ష్మన్న , హేమలత రాజు , పవన్ ,సీన , ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

# రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం

**మంత్రి శ్రీధర్ బాబు**





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం మంథని పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో వారి ప్రావిణ్యతను పెంచడం కోసం ప్రత్యేకంగా నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.ఎన్నికల నియమావళి అనుసరించి ఆలస్యం జరుగుతున్నదని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లకు వీడియోలు, ఆడియోల ద్వారా కోచింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున విద్యను అందించాలనే ఆలోచన మేరకు ఈ నాలెడ్జ్ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా మార్చాలనే ఆలోచన చేస్తున్నాయన్నారు.గత పది సంవత్సరాలపాటు అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవస్థను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.రాజ్యాంగ స్ఫూర్తితో,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు

.రాహుల్ గాంధీ పిలుపుమేరకు రాష్ట్రంలో నవసమాజం, సమానత్వంతో పరిపాలనలో పూర్తిస్థాయిలో ముందుకు వెళ్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మండల నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి వాడు అంబేద్కర్''

## బిమాల మహానాడు కేతపల్లి మండల అధ్యక్షుడు మెరుగుమళ్ళ బిక్షం





కేతపల్లి ఏప్రిల్ 14 (వుదయం విలేకరి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా తుంగతుర్తి బొడ్రాయి సమీపంలో ఉన్న వారి విగ్రహం వద్ద ఘనమైన నివాళులర్పించిన. మాల మహానాడు కేతపల్లి మండల అధ్యక్షుడు మెరుగుమళ్ళ బిక్షం

ఈ సందర్భంగా మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచాడని ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందనఅని అన్నారు.

ఈ కార్యక్రమంలో . ఎంపిటిసి బొజ్జ సుందర్ తుంగతుర్తి ఎంపిటిసి సూది రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కీర్తి వెంకన్న గౌడ్ మాజీ ఎంపిటిసి మట్టి సాల్మన్ సర్పంచ్ ఎడ్ల రమేష్. గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరెడ్డి సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తి సత్యనారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ పాల్వాయి వెంకటయ్య గాదరి సతీష్ ఉపేందర్ లకపాక శేఖర్ రాములు బిక్షం రాజు గాదరి జంపన్న, లకపాక రాజయ్య శేషు బొప్పని కిషోర్ ఏ డాకుల అశోక్ కోటయ్య వీరయ్య చౌడయ్య నాగయ్య శౌరి జార్జి వెంకటేశం నాయకులు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# అన్నారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఈరుగురాల రాజబాపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య మాజీ సర్పంచ్ రమాదేవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు అని అన్నారు అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ పితామహుడు అని. అంబేద్కర్ 1891, ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో ఒక దళిత మహర్ కుటుంబంలో జన్మించారు. అని పేర్కొన్నారు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బి ఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రి అయ్యారు. తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అని అన్నారు రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షునిగా డాక్టర్ అంబేద్కర్ నియమితులయ్యారు. కొత్త రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత కమిటీలో కీలక బాధ్యత పోషించారని అన్నారు ప్రజా నాయకుడు అంబేద్కర్ అని అంబేద్కర్ కేవలం జాతి నాయకుడు కాదు జాతీయ నాయకుడు అని తెలియజేయడానికి కుల సంఘాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పనేం రాజబాపు,నగేష్ యాదవ్, మంచినీళ్ల శ్రీను, లస్మయ్యా,స్వామి,తిరుపతి, బాణయ్య, బాణయ్య, దేవేందర్,విష్ణు,శశి,రిషి, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**
**బాబాసాహెబ్ చిత్రపటానికి,**
**విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులు.**
**జిల్లాలో ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు**

ములుగు,,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని, అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అవసరాలను ముందే ఊహించి , వాటి పరిష్కారం మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడని, అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంస్కరణలు చేశారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని, అంబేద్కర్ ఆశయులా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం ములుగు కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి



అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్ కులాల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు!



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మొట్టమొదటిసారి ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, జనరల్ సెక్రెటరీ బొల్లారపుసదయ్య ,కోశాధికారి బోళ్ల అమర్ ఉపాధ్యక్షులు గోకరపు శ్యామ్ కుమార్ ,బొడిగె శ్రీను,జాయింట్ సెక్రెటరీలు సంపేట సుధాకర్ ,పోడిశెట్టి విష్ణువర్ధన్ ,కార్యవర్గ సభ్యులు మంచాల రాజు తో పాటు సీనియర్ జర్నలిస్టులు అంతడుపుల శ్రీనివాస్, రోజనాల శ్రీను, నిమ్మకురి శ్రీనివాస్ శర్మ, కంకణాల సంతోష్ , సదానందం తదితరులు హాజరయ్యారు.

# ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ జయంతి !



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధ నేతర సిబ్బంది నాయకులు రాజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా, భారతదేశ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత అని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్రాలను అనుభవించే విధంగా రాజ్యాంగ రచన చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి ప్రసాద్, అశోక్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు..!

**– ఆల్ ఇండియా రేడియో మాజీ డైరెక్టర్ చల్లా జైపాల్ రెడ్డి**



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : ఓరుగల్లు నగరం కళాకారులకు పుట్టినిల్లు అని ఆల్ ఇండియా రేడియో మాజీ ఉప సంచాలకులు చల్లా జైపాల్ రెడ్డి అన్నారు. వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ రేడియో కేంద్రం ఎంతోమంది కళాకారులకు అవకాశం కల్పించిందని అన్నారు. ఎంతోమంది వ్యాఖ్యాతలు ఇక్కడ పనిచేసి పేరు ప్రతిష్టలు సంపాదించారని అన్నారు. వ్యాఖ్యాతలకు గతంలో ఉన్నటువంటి కార్యక్రమాలు ఇప్పుడు లేవు అని అలాగే వ్యాఖ్యాతల కార్యక్రమాలు అప్పటికంటే ఇప్పుడు తగ్గాయని అన్నారు. చక్కటి స్వరముతో కార్యక్రమాలను వ్యాఖ్యాతలు విజయవంతం చేస్తున్నారని అన్నారు. వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రిటైర్డ్ సీనియర్ వ్యాఖ్యాతలు నెల్లుట్ల సంధ్య మరియు మొగిలిచర్ల జనార్దన్ లనుఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి, సన్మానం చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రేడియో తో వున్న 30 సంవత్సరాల అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం, గౌరవ సలహాదారు డాక్టర్ ఎల్లయ్య,అసోసియేషన్ నాయకులు ఓదెల కృష్ణ, డాక్టర్ చంద్రశేఖర్,రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్,పంకజ్ మోహన్, స్వప్న,స్వాతి,భాగ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం స్ఫూర్తితో దేశాభ్యున్నతికి పాటుపడాలి కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్పూర్తితో దేశాభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ శశాంక అన్నారు. ఆదివారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్దంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబా సాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి రెండు నిమిషాల్లో గాని రెండు వాక్యాల్లో గాని చెప్పే అంత చిన్న విషయం కాదని అన్నారు. మనము ఇన్నేళ్లుగా అంబేద్కర్ గురించి చదువుతూనే ఉన్నాము, వింటూనే ఉన్నాము, స్మరించుకుంటునే ఉన్నామని చెప్పారు. చదివే పిల్లలైనా, మనమైనా వారి జీవిత చరిత్రలోని ఒక పేజీని మన జీవితంలో పాటించడం చేస్తే గొప్ప సేవ చేసిన వాళ్లమవుతామని అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక రాజకీయ నేతగా కాకుండా,స్వాతంత్ర సమర యోధుడిగానే కాకుండా,ఒక ఎకానమిస్ట్ గా,మ, ఒక న్యాయవాదిగా, ఒక సంఘ సంస్కర్తగా, కేవలం బలహీన, బడుగు వర్గాలకు కాకుండా అన్ని కులాలకు, వర్గాలకు సమాన న్యాయం అందాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అని అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు అందరికీ హక్కులు, ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణ రెడ్డి, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో ప్రమీల రాణి, సోషల్ వెల్ఫేర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మంచిర్యాల,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): చెన్నూరు పట్టణంలో ఎమ్మార్పీఎస్ టీఎస్, ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు తగరం మధురాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగమే ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అణగారిన కులాల వారు స్వాతంత్ర్యంగా తిరగ కలుగుతున్నామని కొనియాడారు. ఆయనకు ఉన్నటువంటి మేధాశక్తితో ముందస్తు ఆలోచనతో తీసుకొచ్చిన రిజర్వేషన్ చాలా అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు భారత భారత రాజ్యాంగం ఉండాలని కోరారు



ఈ కార్యక్రమంలో , చెన్నూరు టౌన్ అధ్యక్షులు శ్రావణ్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ అశోక్ రామయ్య సతీష్ రాజన్ కోసం శేఖర్ లక్ష్మణ్ నాగయ్య ఎమ్మార్పీఎస్ టీఎస్, , దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని బెంగుళూరు గ్రామ శివార్లలో పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు మహదేవ్‌పూర్ మహాదేవపూర్ ఎసై ప్రసాద్ తెలిపారు శనివారం రాత్రి బెగ్లూర్ శివార్లలోని మిర్చి పంటలలోని కళ్ళల్లో పేకాట ఆడుతున్నా నలుగురిని అరెస్టు చేశామని కొంతమంది పరారీలో ఉన్నారు అని తెలిపారు నమ్మదగ్గ అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి పేకాట ఆడే ప్రాంతానికి వెళ్ళగ అక్కడ నలుగురు పేకాటగల్లు దొరికినారు ,మిగత కొంత మంది పరారిలో ఉన్నారని అన్నారు. పేకాట ఆడే ప్రాంతంలో 4 మొబైల్ ఫోన్లు ,23,550 రూపాయలు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



పరకాల, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) :

ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హనుమంత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ అంబేద్కర్ కు పూలమాలవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు భారత రాజ్యాంగం ఒక దిక్సూచి అని మహిళలకు సమాన హక్కు ఓటు హక్కును కల్పించిన మహనీయుడని కొనియాడారు దళిత బలహీన వర్గాలకు స్వేచ్ఛ స్వాతంత్రం జీవించే హక్కు ఉండాలని ప్రపంచ దేశాల్లో ఉన్నటువంటి రాజ్యాంగ సూత్రాలని పొందపరచి భారతీయ రాజ్యాంగం రచించిన మహనీయుడని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ నాయకులు బొచ్చు ప్రశాంత్ మాదిగ, కోకిల రమేష్ మాదిగ, అజయ్ మాదిగ, ఉషశ్రీని తేజ మాదిగ, విశ్వాని తేజ మాదిగ, విశ్వాస్ తేజ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ నారపోగు మృతికి మంత్రి పొంగులేటి నివాళులు



మధిర ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):క్యాన్సర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన చింతకాని మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన సిపి



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంత్యోత్సవాలను పురస్కరించుకొని హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రజలు బాధ్యత తీసుకోవాలి!

**బిఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి..!**
**– సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి**



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా ప్రకటించింది. కాబట్టి రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత భారత ప్రజలపై ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ఆయన అన్నారు ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహంకు పార్టీ నాయకత్వంతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితం మొత్తం కుల నిర్మూలన కోసం అది పోవాలంటే కులాంతర వివాహాలు జరగాలని, సంపద మొత్తం జాతీయపరం చేయాలని ఆయన కలలు కన్నారు.కానీ అందుకు విరుద్ధంగా బిజెపి పరిపాలన చేస్తుందని అని ఆయన మండి వడ్డారు. రాజ్యాంగంలోని లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, ఫెడరల్ విలువలను కాలరాస్తుందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం రక్షణ కోసం బిజెపిని ఓడిస్తేనే అంబేద్కర్ గారికి మనమిచ్చే ఘన నివాళులని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ నభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి,టి ఉప్పలయ్య జిల్లా కమిటీ నభ్యులు వాంకుడోత్ వీరన్న,భాను నాయక్, మంద సంపత్ నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం.!

**ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం..!**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**
**– సిపిఐ కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**

హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా హనుమకొండ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ సాంఘిక సంస్కర్త కుల నిర్మూలన రూపుమావడానికి అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వెనుకబడిన వర్గాలను ఉద్ధరించేందుకు అంకితం చేశాడని భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ పౌరులందరికీ ప్రాథమిక హక్కులు రక్షణకై పాటుపడ్డాడని అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడు మాత్రమే కాదని 140 కోట్ల మందికి పైగా భారతీయుల నాయకుడని అణగారిన కులాల వారి సాధికారత విముక్తికై విద్య రాజకీయ ప్రాతినిధ్యం అత్యంత అవసరమని భావించి విద్యను ప్రోత్సహించిన మహా గొప్ప విద్యావేత్త డాక్టర్ బి అంబేద్కర్ అని కార్మిక చట్టాల రూపకర్త బాల కార్మిక



వ్యవస్థ రూపుమాపడం కోసం ఎనలేని కృషి చేశాడని బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల కోసం లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగం రూపకల్పన చేశాడని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా ప్రైవేట్ పరం చేస్తూ లౌకిక ప్రజాస్వామ్య వాదానికి భారత రాజ్యాంగానికి మార్చే ప్రయత్నాలు చేస్తుందని కులాల మధ్య మతాల మధ్యన చిచ్చులు పెట్టి చోద్యం చూస్తుందని విడదీసి పాలించడం ఒకే రాజు ఒకే మతం ఒకే కులం నినాదంతో హిందుత్వాన్ని పెంచి పోషించే విధంగా బిజెపి విధానాలు హిందుత్వాన్ని రెచ్చగొడుతున్నాయని విమర్శించారు వీటిని తిప్పి కొట్టి భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరికి పైన ఉందని రాబోయే ఎన్నికలలో మతోన్మాద హిందుత్వ బిజెపిని ఓడించడానికి మేధావులు ప్రజలు ఆలోచించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మధ్యలో ఎల్లేష్ మద్దెల ఎల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద సదాలక్ష్మి , మునిగాల బిక్షపతి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషా బోయిన సంతోష్ వేల్పుల చరణ్ రవితేజ శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికే ఆదర్శం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్..!



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : ప్రపంచానికే ఆదర్శం...డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ప్రముఖులు వరంగల్ డివిజనల్ ఢిఫో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఆదివారం వరంగల్ సిటీలో కాశీబుగ్గ అంబేడ్కర్ జంక్షన్, ప్రతాప్ నగర్లోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ భవన్, గిర్మాజిపేట, ఖిలావరంగల్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను పురస్కరించుకోని అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు వరంగల్ డివిజనల్ ఢిఫో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి చెందాలనే ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించిన మహా వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్...ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్సిఐ మేనేజర్లలు రాజేంద్ర ప్రసాద్, శవరణ్, దీరాజ్ కుమార్, కిషాన్, ఎఫ్సీఐ స్టాఫ్ సి.జగదీశ్వర్, ఐత రాజు, హరికిషాన్, మురళీ, కిరణ్, కృష్ణా, వెంకి, శంకర్, గణేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ యూనియన్ జోనల్ అడిషనల్ సెక్రెటరీ ఐత రాజు, రీజినల్ ప్రెసిండెంట్ సి.జగదీశ్వర్, ఎఫ్సిఐ మేనేజర్లలు రాజేంద్ర ప్రసాద్, శవరణ్, దీరాజ్ కుమార్, కిషాన్, ఎఫ్సీఐ స్టాఫ్ హరికిషాన్, మురళీ, కిరణ్, కృష్ణా, వెంకి, శంకర్, గణేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



ఖానాపురం ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఇంటి వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ అడుగుజాడలో యువత పయనించాలన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూడుపూల్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, సీనియర్ నాయకులు పరుచూరి రత్నాకర్ రావు. బొబ్బ విద్యాసాగర్ రావు, దేవినేని వేణుగోపాల్ రావు, కోరే రాములు, వల్లే రవి, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, మాజీ సర్పంచి భూక్య నర్సింహ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ నరసింహనాయక్, పిండి కుమార్, బొమ్మగాని నవీన్, కొనుకటి రాజు, మాజీ వార్డ్ సభ్యుడు అజ్మీర రాజు నాయక్, నాయకులు వెల్డింగ్ సాంబయ్య, ఆరె సంపత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ములుగు, ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించిన ములుగు జిల్లా అధ్యక్షుడు లిపైడాకుల అశోక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,



ప్రపంచ మేధావి,నవభారత నిర్మాత,బహుముఖ ప్రజ్ఞాశాలిగా అణగారిన పేద,బడుగు,బలహీన వర్గాల క్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు..

అత్యంత మేధోసంపతితో భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ .అణగారిన వర్గాల కోసం జీవితాంతం పరితపించి వారి జీవితాల్లో సామాజిక విప్లవ స్ఫూర్తి నింపిన ప్రదాత అంబేద్కర్ అని పేర్కొన్నారు..

స్వాతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు,మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ జీవనం గడపాలని ఆశించి భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని కాంక్ష

# దొంగ జీవోలతో ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ.

***ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు.***
***రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం.***
***పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ బలరాంనాయక్ అధిక మెజార్టీ ఇస్తాం.***
***లింకు రోడ్ల నిర్మాణాలపై బహిరంగ చర్చకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధమా.***
***మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల.***



ఖానాపురం ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికలకు ముందు దొంగ జీవోలను తీసుకువచ్చి ప్రజలను కార్యకర్తలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లోని తండాలలోని బీటీ రోడ్లను లింకు రోడ్లు ఇంటర్నల్ రోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిగాని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులుగాని ఎవరైనా సరే నిర్మాణం జరిగే రోడ్ల పనులను ఆపాలని ఏ అధికారితోనిగాని ఏ నాయకులతోగాని అన్నట్లు నిరూపిస్తే దేనికైనా మేము సిద్ధం రోడ్లు ఆపాలని దానిపై బహిరంగ చర్చకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధమని వారు సవాల్ విసిరారు. బహిరంగ చర్చకు బిఆర్ఎస్ పార్టీ నాయకులే ఎప్పుడు ఎక్కడ స్థలము డేటు నిర్ణయించి పత్రికాముఖంగా తెలపాలని వారు డిమాండ్ చేస్తూ, ప్రజలు బిఆర్ఎస్ పార్టీని చిదరించి ఓడించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదా అని వారు తెలుపుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మండలం నుంచి ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ కు అత్యధిక మెజార్టీని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి సహాయ సహకారంతో ఎంపీకి మెజార్టీ అందిస్తామని పత్రిక ముఖంగా వారు తెలుపుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలలో భాగంగా ఇప్పటికే చాలా వరకు నెరవేర్చమని మిగిలిన వాటిని కూడా త్వరలోనే నెరవేరుస్తామని తెలుపుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడిందని ఆనమ్మకంతోనే అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక సీట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారని తెలుపుతూ ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని చక్కగా ఉండాలని పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ కనుమరుగైపోతుందని వారు తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కోటి 45 లక్షలు ఎస్డిఎఫ్ నిధులను తీసుకొచ్చారని తెలుపుతూ పాకాల కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారం శుభ్రం చేయడం కోసం 45 లక్షలు వెచ్చించారని వివిధ కుల సంఘాల మహిళా బిల్డింగుల నిర్మాణం త్రాగునీటి నివారణ కోసం మండల%శీ%లోని గ్రామల అభివృద్ధి పనుల కోసం వేచ్చేస్తున్నారని తెలుపుతూ, బిఆర్ఎస్ పార్టీ నాయకుల వలె దొంగ మాటలు ప్రజలకు చెప్పే పద్ధతి కాంగ్రెస్ పార్టీలో లేదని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏం చెప్పిందో చేసేదే కాంగ్రెస్ పార్టీ అని ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలించే సత్తా ఒక కాంగ్రెస్ పార్టీకె ఉందని ప్రజలందరికీ అర్థమైందని వారు తెలుపుతూ లేనిపోని అబద్ధాలను మాట్లాడె నాయకులు అనవసరంగా కాంగ్రెస్ పార్టీపై నిందలు వేసే నాయకుల నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరిస్తూ సొసైటీలోని కొనుగోలు కేంద్రాల్లోగానీ గన్ని సంచులలో గాని జరిగిన కుంభకోణాన్ని త్వరలోనే బయటికి తీస్తామని వారు పత్రికా ముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూడుపూల్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, సీనియర్ నాయకులు పరుచూరి రత్నాకర్ రావు. బొబ్బ విద్యాసాగర్ రావు, దేవినేని వేణుగోపాల్ రావు, కోరే రాములు, వల్లే రవి, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, మాజీ సర్పంచి భూక్య నర్సింహ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ నరసింహనాయక్, పిండి కుమార్, బొమ్మగాని నవీన్, కొనుకటి రాజు, మాజీ వార్డ్ సభ్యుడు అజ్మీర రాజునాయక్, నాయకులు వెల్డింగ్ సాంబయ్య, ఆరె సంపత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**









రాయపర్తి ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)మండలం మైలారం , ఊకల్,గన్నారం, జగనాథపల్లి, పేర్కవేడు, కొండాపురం, కేశపురం, కొలన్ పల్లి గ్రామలతో పాటు రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబెద్కర్ 133వ జయంతి వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , ఆర్ ఆర్ గ్రూప్ కంపెనీ ఎండి పరపాటి శ్రీనివాస్ రెడ్డి, దళిత రత్న అయిత యాకయ్య,లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు అంబేద్కర్ తెలిసినంత మరెవరికి తెలియవు ప్రజానీకంతో సంబంధం లేకుండా నిమ్మ జాతీయుల ఉద్ధరణకు కృషి చేయాలని ఆనాడే రాజ్యాంగ సభ్యుడైన నెహ్రూ గారి మంత్రివర్గంలో న్యాయశాఖ స్వీకరించిన మిదట యావత్తు ప్రజలతో అంతర్భాగంగానిమ్మజాతీయులుపూర్వగమించగలరనిబడుగు బలహీన వర్గాలకు బలం ఇచ్చిన నాయకుడు దేశానికి నడక నేర్పిన దార్శనికుడు ప్రజలందరూ ఒక్కటే అని నమ్మే సమాజహితుడు,ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకై స్మరించుకుంటూ, ఆయన ఇచ్చిన రాజ్యాంగాన్ని ఆచరిద్దాం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్ రావు ,ఆరూరి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఉల్లెంగల నర్సయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎనగందుల మురళి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెటబాబు, ఎలమంచ శ్రీనివాసరెడ్డి, లేత ఆకుల యాదవ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, చెరుకు రవి, దళితరత్న అయిత మల్లేష్, గబ్బెట బాబు, కంజర్ల ఎల్లయ్య, ఐత యాకయ్య, అయిత శ్రీనివాస్, పోలేపాక బిక్షపతి,అయిత దయాకర్, గ్రామాలలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# జనాదరణ చూసి ఓర్వలేకే దాడులు ... ఎమ్మెల్యే అనంత.

**చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తున్నారు.**
**మేమంతా సిద్ధం బస్సు యాత్రకు అనూహ్య స్పందన.**
**రాష్ట్రంలో భయాందోళన సృష్టించడానికి ప్రణాళికలు.**
**దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి.**
**ఎన్నికల కమీషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.**
**ఎమ్మెల్యే అనంత, ఎంపి అభ్యర్థి శంకర నారాయణ డిమాండ్. అనంతలో గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన.**

అనంతపురం, ఏప్రిల్ 14 : ( వుదయం ప్రతినిధి ) ప్రజల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ అన్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు అనూహ్య స్పందన వస్తోందని, దీన్ని జీర్ణించుకోలేక చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఆదివారం అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జగన్‌పై దాడికి ఖండించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనంత, శంకర నారాయణ మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై పక్కా ప్రణాళికతోనే దాడి జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రంలో ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. అయినా ప్రజలు వాటిని నమ్మడం లేదని అన్నారు. రాయలసీమలో ప్రారంభించిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ఎక్కడ చూసినా జనం తండోపతండాలుగా తరలివస్తున్నారని చెప్పారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా జన నాయకుడు జగన్ కోసం ప్రజలు నిరీక్షిస్తున్నారని తెలిపారు. దీన్ని చూసి జీర్ణించుకోలేక రాష్ట్రంలో భయందోళన సృష్టించడానికే జగన్‌పై దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి ఘటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఆక్షేపణీయమన్నారు. ఈ రోజు చంద్రబాబు, టీడీపీ నేతలు రెచ్చిపోవడానికి కారణం బీజేపేనేనని అన్నారు. దీన్ని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి దాడుల వల్ల వైసీపీ శ్రేణుల మనోధైర్యం ఏమీ దెబ్బతినదని, రానున్న రోజుల్లో చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అణగారిన వర్గాల అశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

**రాజ్యంగ ఫలాలు అందరికి అందేలా చూడడమే ఆయనకు మనమిచ్చే ఏకైక నివాళి**
**జయంతి వేడుకలలో తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు**



మేడిపల్లి ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): నవభారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా నిలిచారని ఆయన ఇచ్చిన స్పూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా చూడటవే మనము అయనకిచ్చే ఘన నివాళి అని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలో భాగంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ,కీసర మండల్ లో జరిగిన జయంతి ఉత్సవాలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అన్ని కూడా ఆయన రాసిన రాజ్యాంగం అందించిన ఫలాలేనని అన్నారు. ఆకలి, అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహెూ రాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారని అన్నారు.ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, బి బ్లేక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్,కీసర మండల్ ఎంపీపీ ఇంద్ర లక్ష్మీనారాయణ,నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కీసర మండల్ ప్రధాన కార్యదర్శి విజయ్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ,కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ పరిధిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి**
**అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన తుంగతుర్తి రవి**





మేడిపల్లి ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని పిర్జాగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గణేష్ నగర్,కాటేపాక యువసేన ఆధ్వర్యంలో మేడిపల్లి బొడ్రాయి, నివాళులర్పించారు, కాచివానిసింగారం తదితర ప్రాంతాలలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ....

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా భారతీయులకు లభించిన గొప్ప వరం రాజ్యాంగమని,రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన వజ్రాయుధం "ఓటు హక్కు" అని అలాంటి ఓటు హక్కును ప్రజలు దుర్వినియోగం చేయకుండా నికార్సైన, నిజాయితీపరులైన,ప్రజా సేవకులకు మాత్రమే ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిళుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్ మరియు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘం సభ్యులను రైతులను ఆదుకోవడం పాకాల రైతుమిత్ర సంఘం ఉద్దేశం.

**లాభాలలో పాకాల రైతుమిత్ర సహకార సంఘం.**
**ఘనంగా 19వ వార్షిక మహాసభ.**
**సంఘం అధ్యక్షుడు గులాం బాబా.**



ఖానాపురం ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): పాకాల రైతుమిత్ర సహకార సంఘంలోని సభ్యులను రైతులను ఆదుకోవడమే పాకాల రైతు మిత్ర సంఘం ఉద్దేశమని పాకాల రైతు మిత్ర సహకార సంఘం అధ్యక్షుడు (ఆర్.ఎం.పి పి.ఎం.పి) గులాం బాబా అన్నారు. మండలంలోని పాకాల రైతుమిత్ర సహకార సంఘం 19 వ వార్షిక మహాసభను సంఘం సభ్యులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘంలోని 65 మంది సభ్యులతో వారి వాటాదనం 65 లక్షల రూపాయలపై పైచిలుకతో సంఘం లావాదేవులు నడిపిస్తున్నామని తెలుపుతూ సంఘం సభ్యుల సహకారంతో సంఘాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి ముందుకు తీసుకెళ్తామని అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా సంఘానికి వచ్చే విధంగా నాయకులతో అధికారులతో మాట్లాడి సంఘం సభ్యులతో పాటు రైతుల వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి సంఘం సభ్యులు రైతులను ఆదుకొని సంఘాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని సంఘం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల రైతు మిత్ర సహకార సంఘం ఉపాధ్యక్షుడు ఎడ్ల బిక్షంరెడ్డి, డైరెక్టర్లు దేవులపల్లి నర్సింహారావు, వల్లెపు శ్రీను, దేవినేని శ్రీను, మండలపు శ్రీనివాసరావు, సిరిపోతుల వీరాస్వామి, చూడి మధుసూదన్ రెడ్డి, ఎడ్ల వాసుదేవరెడ్డి, సభ్యులు కుంచారపు వెంకట్ రెడ్డి, మల్యాల పోశెట్టి, తక్కళ్లపెల్లి రమేష్, ఎడ్ల సత్తిరెడ్డి, కొమురయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆలోచనలు ఎందరికో స్ఫూర్తి:

**పి ఆర్ టి యు. టి ఎస్.జిల్లా అధ్యక్షుడు పి.తిమ్మారెడ్డి**



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)అయిజ పట్టణంలో పి ఆర్ టి యు. టి ఎస్. అయిజ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు పచ్చర్ల తిమ్మారెడ్డి ముఖ్య అతిథిగా భారతరత్న డా. అంబేద్కర్ జన్మదిన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తిమ్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించేందుకు భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ జీవితకాల కృషి చేశారని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు ఆయన జీవితకాల పోరాటం చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని మన జీవితంలో మార్పులకు సంకల్పించాలి' అని అన్నారు. మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ 'భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నా నివాళులు తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి తరానికి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐజ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి, నాగరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎబెలు, బసన్న, చిన్నతిమ్మప్ప, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు వెంకటస్వామి, ప్రభాకర్, రామకృష్ణ, గజరాజు, కృష్ణ, రాజేష్ ఖన్నా, కృష్ణ, పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# పదవ తరగతి విద్యార్థులకు బహుమతి ప్రధానం



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఐజ మండలములోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి 2022 -23 కి సంబంధించిన పదవ తరగతిలో ఎక్కువ గ్రేడ్ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రైజ్ మనీ అందజేశారు. అయిజ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం ఉదయం 10 గంటలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చదివించాలని ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని ప్రజలను కోరారు. మొదటి స్థానం పొందిన పులికల్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన మహబూబ్ బాషా 9.5/10 సాధించినందుకు 5వేల రూపాయలు సంకాపురం రాముడు మాజీ సింగిల్ విండో చైర్మన్ అందజేశారు. అయిజ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన రాజేష్ 9.3/10 రెండవ స్థానం పొందిన వారికి బహుమతి ప్రదాత సిటిజన్ ఫోరం అధ్యక్షుడు చాకలి ఆంజనేయులు 3 వేల రూపాయలు అందజేశారు. అయిజ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ప్రవల్లిక రెండవ స్థానం 9.3/10 కు ప్రైజ్ మనీ ప్రజా సంఘాల ఐక్యవేదిక 3 వేల రూపాయలు అందజేశారు. మూడవస్థానం పొందిన చిన్న తాండ్రపాడుకు చెందిన రాజేశ్వరి 9.2/10 కి ప్రైజ్ మనీ బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప 2వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమములో నాగర్ దొడ్డి వెంకట రాములు, మాజీ టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్, ప్రజా సంఘ నాయకులు పులికలు ప్రభాకర్, ఆనందరాజు, బోయ రవి, డాక్టర్ రాజు, గోరంట్ల స్వామి, దాస్, మాల మల్లికార్జున్, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్133వ జయంతి వేడుకలు:

**నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు వీరన్న**



అలంపూర్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి)అయిజ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో

నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి. వీరన్న ఆధ్వర్యంలో సమితి సభ్యులు ఆదివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్133వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఆశయాలను కొనసాగిస్తామంటు నినాదాలు చేస్తూ జయంతి వేడుకలలో ఘనంగా నివాళులర్పించారు.

ఎన్ జే ఎస్ ఎస్. అధ్యక్షుడు, సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ తెలివైన విద్యార్థి, న్యాయశాస్త్రం, ఆర్థిక శాస్త్ర అభ్యాసకుడు. అతను కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ రెండింటి నుండి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పట్టాలను పొందాడు. భారతదేశ రాష్ట్రాన్ని ప్రాచీన నమ్మకాలు, ఆలోచనల నుండి విముక్తి చేయడానికి అతను ఆర్థికశాస్త్రంలో తన బలమైన పట్టును ఉపయోగించాడు. అంటరాని వారికి ప్రత్యేక నియోజక వర్గాలను సృష్టించే భావనను ఆయన వ్యతిరేకించారు. అందరికీ సమాన హక్కులను సమర్ధించారని అన్నారు. అతను బ్రాహ్మణేతర వర్గాల ప్రజలతో కూడిన సామాజిక బహిష్కృతుల మధ్య విద్యను ప్రోత్సహించడానికి బహిష్కృత హితకారిణి సభను స్థాపించాడు . అతను అణగారిన తరగతుల గురించి మరింత రాయడానికి ఐదు పత్రికలను-మూక్‌నాయక్, బహిష్కృత్ భారత్, సమత, జనతా మరియు ప్రబుద్ధ భారత్‌లను ప్రవేశపెట్టారని తెలిపారు. బ్రిటీష్ వారు సూచించిన విధంగా వెనుకబడిన తరగతుల ప్రజలకు ప్రత్యేక ఓటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. సుదీర్ఘ చర్చల తరువాత, వెనుకబడిన తరగతుల తరపున అంబేద్కర్, ఇతర హిందూ సంఘాల తరపున కాంగ్రెస్ కార్యకర్త మదన్ మోహన్ మాలవ్య మధ్య ఒక ఒప్పందం కుదిరింది. పూనా ఒడంబడికగా పిలువబడే ఈ ఒప్పందం, బ్రిటిష్ ప్రభుత్వం సూచించిన విధంగా 71 స్థానాలకు వ్యతిరేకంగా చట్టసభలో 148 సీట్లు పొందేందుకు అణగారిన వర్గానికి అనుమతినిచ్చింది. ఈ అణగారిన తరగతి తరువాత భారత రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగ గా గుర్తించబడిందని అన్నారు. బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత, అంబేద్కర్‌ను మొదటి న్యాయ మరియు న్యాయ శాఖ మంత్రిగా ఆహ్వానించారు, ఈ ప్రతిపాదనను ఆయన అంగీకరించారు. అతను తరువాత భారతదేశం యొక్క మొదటి రాజ్యాంగాన్ని రూపొందించడానికి నియమించబడ్డాడు, దానికి అతను బాధ్యత వహించాడు. తద్వారా భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బి. కే. సురేష్, కే.రాజు, సతీష్, శేఖర్ బాబు, తులసి రామ్, మహేందర్, ముని స్వామి, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.!



కాజీపేట, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని కాజీపేట్ మండలంలోని రాంపూర్ గ్రామంలో 347 సర్వేనెంబర్ భూపోరాట కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాలబిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో [redacted]

ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు కొయ్యడ కుమార్, పద్మ, లక్ష్మి, మునిగాలయాదగిరి, బి సరూప ,అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు





గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అంజి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక జాతికి సంబంధించిన వ్యక్తి కాదు అని వర్గాలకు అన్ని మతాలకు అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు తో పాటు ఎస్.వి.ఆర్ రాజు యాదవ్,, నెంబర్ నరసింహ, స్వామి నాయుడు, విజయభాస్కర్, కొండపల్లి రమేష్, నాగరాజు, తెలంగాణ నాగరాజు, నర్సింలు రఘు, బుల్లెట్టు లక్ష్మన్న, రామ్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 14( వుదయం ప్రతినిధి)భారతరత్న బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్, తపస్ రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్,జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆర్ఐ నరసింహ ఆర్ఎస్ఐ శివశంకర్ ఏ ఆర్ ఎస్ ఐ లు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తపస్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, నాయకులు సీతారాములు, గుర్నాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మాణిక్ ప్రభు, వెంకట్ రెడ్డి

వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వి హెచ్ పి ఆధ్వర్యంలో....

నారాయణపేట విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ న్యాయ సలహాదారు రఘువీర్ యాదవ్,డాక్టర్ క్యాతం రఘు,పి. శివకుమార్ ,మీలగిరి కాంబ్లే, ప్రవీణ్ , వడ్ల శ్రావణ్ కుమార్ తోపాటు బజరంగ్దళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ....

అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటరామరెడ్డి,బలరాములు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయిలు, హనుమంతు, నాగరాజు, అశోక్, రాజు, బొడ్డే సత్యప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ లతోపాటు సిఐటి నాయకులు అధిక సంఖ్యలో

# శ్రీ హనుమాన్ రైతు పరపతి సంఘం అధ్యక్షుడిగా సోమయ్య.



ఖానాపురం ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామంలోని శ్రీ హనుమాన్ రైతు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా మీరాల సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం బాధ్యులు తెలిపారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ హనుమాన్ రైతు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు మీరాల సోమయ్య, ఉపాధ్యక్షుడు మాచర్ల నరేష్, కార్యదర్శి పిండి కుమార్, సహాయ కార్యదర్శి కత్తి బిక్షపతి, కోశాధికారి పొద్దుటూరు వాసుదేవ్, సలహాదారులు ఎర్రబెల్లి బలరాం, మాచర్ల కొమ్మాలు, పులి పెద్ద వీరయ్య, కత్తి కుమారస్వామి, బొమ్మెర దూడయ్య సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# భారత రాజ్యాంగ వాస్తు శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్**



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్, వారి మిత్రబృందం అయిజ పట్టణ స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆ మహానుభావున్ని స్మరించుకుంటూ అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనంపై, సమసమాజ నిర్మాణం పై, అణగారిన వర్గాల ఆశజ్యోతిగా ఆ మహానుభావుడు చేసిన పోరాటం అనితరసాధ్యం అని, దళితుల ఆత్మ గౌరవ ప్రతీకగా, జాతీయ పతాకంలో అశోక ధర్మ చక్రం, తరువాత మూడు సింహాల సూచన ఆయనదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టి. నర్సింహులు, ఎం.నజీర్ అహ్మద్, వై. వెంకటేష్, దూద్ పాషా, చంటి, చిన్న, ఈరేష్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన

**అయిజ మండల ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్**



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అయిజ మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో గీతాంజలి వెంకటేష్, కాకతీయ రవి, ఠాగూర్ తిమ్మప్ప, అక్షర మహేందర్ , కిడ్స్ హెూమ్ స్కూల్ శ్రీనివాస్ రెడ్డి , సిద్ధార్థ స్కూల్ సుబ్బారెడ్డి , శాంతినికేతన్ స్కూల్ తిమ్మప్ప , భారత్ మోడల్ స్కూల్ సుధాకర్ పాల్గొన్నారు.

# అనంతలో భారీ అగ్నిప్రమాదం. 2 కోట్ల మేర ఆస్తి నష్టం.



అనంతపురం, ఏప్రిల్ 14 : ( వుదయం ప్రతినిధి ) నగరంలోని గుత్తి రోడ్డు నందు గల శ్రీ హనుమాన్ ఎంటర్ప్రైజెస్ గోడౌన్ నందు భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గోడౌన్లో ఉన్న ఫ్రిడ్జ్ లు ,ఏసీలు, కూలర్లు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేక ఏదైనా ఇతర కారణాలు ఉన్నాయా అన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో సుమారు 2 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

# బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన సొసైటీ చైర్మన్.

**-మూల మధుకర్ రెడ్డి.**





బయ్యారం ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): బయ్యారం మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న సొసైటీ చెర్మన్ మూల మధుకర్ రెడ్డి తన సొంత గ్రామము లక్ష్మినర్సింహాపురంలో అదేవిధంగా బయ్యారంలో బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమములో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదే విదంగా మండలంలోని మిర్యాల పెంట మాజీ ఉప సర్పంచ్ రమేష్ అన్న కుమారుని రెసెప్షన్ సంబా తండాలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వాదించారు,కస్తూరి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బావుసింగ్ మనుమడి రిసెప్షన్ కు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వాదించడం జరిగినది.ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మాజీ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి విరారెడ్డి,రాము నాయక్, చెరుకు పల్లి నర్సియ్య, బాబాతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

**భావితరాలకు స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఆదివారం కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందాలన్నారు సమాజంలో కుల వివక్ష రచించి ప్రతి ఒక్కరు సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు అంబేద్కర్ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు సంస్కరణలకు ఆధ్యుడని భీమ్ రావు రాంజీ అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడని 1891 ఏప్రిల్ 14 1956 డిసెంబర్ 6 ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘసంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని%అ%స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి గా పని చేశారని ఇతను కులంబియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ డాక్టర్ పట్టాలని పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారన్నారు న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రలో పరిశోధనలు చేశారని మొదట్లో న్యాయవాదిగా అధ్యాపకుడిగా ఆర్థికవేత్తగా పని చేశాడన్నారు తర్వాత భారతదేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళిత సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడన్నారు 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మతమార్పిడి చేసుకున్నారు భారత రాజ్యాంగ రూపకల్ప డాక్టర్ బాబాసాహెబ్ అని కొనియాడారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయిం కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ బలిజ పద్మ రాజారెడ్డి గంధం గంగాధర్ నాయకులు పేట భాస్కర్ పసుల కృష్ణ ప్రసాద్ బలిజ రాజారెడ్డి ఎంబెరి సత్యనారాయణ మ్యాకల నర్సయ్య చెట్లపల్లి రంజిత్ చిట్యాల లక్ష్మీనారాయణ శ్రీరాముల అమరేందర్ కొంతం నవీన్ నేమూరి భూమయ్య అయిండ్ల గణేష్ తునికి సాయి బలిజ శివ చిట్యాల అశోక్ తెడ్డు విజయ్ కండ్లె నరేష్ గొల్లపల్లి ఎల్లయ్య చిట్యాల సందీప్ ధనని లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ...



అచ్చంపేట2024 (వుదయం ప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట పట్టణం లింగాల్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ..ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అంబేద్కర్ జయంతి అంటే ప్రపంచం మొత్తం గర్వపడే రోజన్నారు,ప్రతి ఒక్కరికి హక్కు కల్పించారన్నారు.ప్రతి భారతీయడికి పవిత్ర గ్రంథం బి ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని అన్నారు.బాబా సాహెబ్ అంటే సత్యం, ఆత్మగౌరవం, ధైర్యం, ఆదర్శం అన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చరిత్ర పిల్లలకి తెలియాలని వివరించాలని,అణగారిన వర్గాలకు హక్కులు కల్పించారన్నారు.అంబేద్కర్ జీవితం మనందరికీ ఆశయం, ఆదర్శం కావాలని రాజ్యాంగం ద్వారానే సామాజిక పదవులు ఇవ్వడం, రిజర్వేషన్ వ్యవస్థ అమలు చేయడం జరుగుతోందన్నారు.వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ ఆశయాలను మనమందరం కొనసాగించాల్సి ఉందన్నారు. జాతికి వెలిగునిచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యార్థి దశలో అంటరానితనానికి గురయ్యారని, సమాజంలో అందరికీ సమానత్వం ఉండాలని ఆయన పోరాడారని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప విద్యావేత్త,న్యాయవాది అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమాన హక్కులు కల్పిస్తున్నారని, సంక్షేమ పథకాల్లో సగానికిపైగా బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్నారన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందుకుని సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా ప్రతి ఒక్కరు ఎదగాలని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్యాక్స్ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావణ్య



రాయపర్తి ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావణ్య పరిశీలించారు. ఈ సెంటర్ నిర్వాహకులతో టర్బలిన్ షీట్, గోనె సంచులు అందుబాటులో ఉంచి తేమ 17 శాతం రాగానే కాంట వేయాలని సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 187 కొనుగోలు కేంద్రాలు కొనసాగిస్తున్నాయని రైతులు నాణ్యమైన ధాన్యం తీనుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధరను పొందాలని చెప్పడం జరిగింది తొందరగా కాంటాలు వేయాలని ట్రాన్స్పోర్ట్ చేసి ట్యాబ్ ఎంటర్ చేసి రైతులకు డబ్బులు వచ్చే విధంగా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్డిఏ పిడి కౌసల్యదేవి,డిసిఓ సంజీవరెడ్డి, డిఎంఓ సంధ్యారాణి, మండల తాహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, ఏవో గుమ్మడి వీరభద్రం, ఏపీవో కుమార్,ఆర్ ఐ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శిలు అశోక్, మహేందర్ రాకేష్, రైతులు రామచంద్రారెడ్డి, నాగుల రాంబాబు,పిరణి యాకయ్య పరకాల కొమరమ్మ, సెంటర్ ఇంచార్జ్ ఐత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్

**జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. మహిళల హక్కుల కోసం, వారి చదువు కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ వీరబద్రప్ప , బి.సి సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, జెడ్పి సి. ఈ. ఓ కాంతమ్మ, ఎస్సి కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు, డి.వై.ఎస్.ఓ బి.ఎస్ ఆనంద్, కలెక్టరేట్ సిబ్బంది, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

**అంగరంగ వైభవంగా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు.**

**ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు, ఎంపీపీ వేములపల్లి.**



ఖానాపురం ఏప్రిల్ 14 వుదయం ప్రతినిధి. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకను అంగరంగ వైభవంగా ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ ఎన్నికలు ప్రకాష్ రావులు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, సిపిఎం పార్టీ నాయకుడు కందికట్ల వీరేష్, నాయకులు మర్రి రామస్వామి, బోడ పూలునాయక్, ఎస్.కె మౌలానా, గొర్రె రవి, కుందనపెల్లి సుధాకర్, గుల్లపల్లి విజయ్, చెన్నూరి సత్యం, మర్రి దావిద్, మర్రి వెంకన్న, హనుమంతు, మర్రి అఖిల్, పిసర వెంకన్న, తలగంపల ప్రభాకర్, తలగంపల గణేష్, మర్రి రాజాలు, మర్రి ఎస్, ముదుసు రమేష్, స్వామి, భాషబోయిన చంద్రయ్య, నెలమరి నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ ప్రజలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కీర్తిశేషులు ఆంజనేయులు గద్వాల మున్సిపాలిటీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ పుట్టిన రోజు సందర్భంగా గద్వాల్ జనరల్ హాస్పిటల్ నందు గద్వాల తిరుపతి దేవస్థానం అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గద్వాల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ మిత్రబృందం కలిసి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఇంతటి చక్కటి కార్యక్రమంలో మావంతు సహకారంతో మేము కూడా భాగస్వామ్యం అయినందుకు మాకు చాలా సంతోషంగా ఉందిఅని కే ఆంజనేయులు కుటుంబ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటేష్, కే.రాజు బి,వెంకటేష్, కే.రాజ్ కుమార్, కళ్యాణ్, హనుమంతు, గద్వాల తిరుపతి దేవస్థానం అన్నదాన ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు.





ధర్మసాగర్ ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం గంగారపు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ,

అంబేద్కర్ ఈ యొక్క భారతదేశానికి దిశా దశ లాంటివాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఈరోజు మన భారతదేశమే కాకుండా ప్రపంచ దేశాలు కూడా కొనియాడుచున్నాయి. ఆయన రచించిన రాజ్యాంగంలో ఈ దేశంలో ఉంటు ఈ దేశంలో నివసించు ప్రజలందరికీ అనువైన రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. కులమత బేధం లేకుండా అందరికీ సమానంగా రాజ్యాంగాన్ని రచించడం జరిగింది .అంతేకాకుండా ఈ దేశంలో మహిళలు కూడా పురుషులతో సమానం అని ప్రసవం ముందు ప్రసవం తర్వాత సెలవులు ఇవ్వాలని అన్నాడు .అంబేద్కర్ అంటరానితనాన్నిరూపు మార్చడం కోసం ఎంతో కష్టపడడం జరిగింది. దళితులకు విద్యా ఉద్యోగ రంగాలలో ఎంత కాలం నష్టపోతున్నారని చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదని సమాజంలో కనీసం మనుషులుగా గుర్తించడం లేదని అన్నాడు. భారతదేశానికి వచ్చిన సైమన్ కమిషన్కు అర్జీ పెట్టుకోవడం జరిగింది అప్పుడు సైమన్ కమిషన్ అధ్యక్షుడిగా ఇంగ్లాండ్ నుండి భారతదేశానికి వచ్చినపుడు ఈ యొక్క అగ్రకుల ఆధిపత్య నాయకులు డిప్రెస్డ్ క్లాసెస్ మరియు అంటరాని వారికి చట్టసభల్లో సమాన అవకాశాలు కల్పిస్తే వారు మన మీదికి తిరగబడతారని మరియు వారు చేసే పనులు కూడా చేయకుండా మనం మనమే చేయవలసి వస్తుందని ఆరోజు కమిషన్ గో బ్యాక్ అని చెప్పి వెనుకకి పంపించడం జరిగింది. అప్పుడు అంబేద్కర్ కుట్రను గమనించి సైమన్ కమిషన్ వెల్కమ్ అని వారిని స్వాగతించడం జరిగింది. అప్పుడు ఆ యొక్క కమిషన్ పంజాబ్లో పర్యటించినప్పుడు లాలాజలపతిరాయ్ ఒక కమిషన్ పర్యటించకుండా వ్యతిరేకించడం వల్ల లాఠీ దెబ్బలు తిని మరణించాడు. అంటే భారతదేశంలో మొదటి ద్రోహి ఇతడే డిప్రెస్డ్ క్లాసెస్ అంటరాని వారి హక్కుల మీద వారి బతుకుల మీద మన్నుబోసే ప్రయత్నంలో ప్రాణ త్యాగం చేశాడు. పంజాబ్ కేసరయ్యారు అక్కడి నుండి ముంబై వచ్చిన సైమన్ కమిషన్ వెల్కమ్ టు అంబేద్కర్ స్వాగతించడం జరిగినది .అక్కడ నుండి స్టడీ చేయడానికి చెన్నై చేరిన కమిషన్ కు టంగుటూరి ప్రకాశం వ్యతిరేకించి రొమ్ము చూపించి కాల్చండి రా అంటూ తూటాలకు ఎదురుగా వెళ్లి రొమ్ము చూపించినందుకు ఆయన కూడా ఆంధ్ర కేసరి అయ్యాడు. తమిళనాడుకు వెళ్ళగా అక్కడ పెరియర్ వెల్కమ్ అంటూ సైమను కమిషన్ను స్వాగతించారు .అక్కడి నుండి స్టడీ చేస్తూ బెంగాల్ వెళ్లెను అక్కడ జోగేంద్రనాథ్ మండల్ సైమన్ వెల్ కమ్ అంటూ స్వాగతం పలికాడు దేశమంతటా తిరిగి స్టడీ చేసిన సైమన్ కమిషన్ భారత దేశంలో డిప్రెస్డ్ క్లాసెస్ అయినా మంగలి , కుమ్మరి, కమ్మరి , మేదరి , చాకలి, లాంటివారు వృత్తి పనులు చేసుకునే వారే కాకుండా అంటరాని వారు అస్పృశ్యులు కూడా ఉన్నారు. చట్టసభల్లో వీరికి ప్రాతినిధ్యం ఇవ్వచ్చు అంటూ నివేదికను బ్రిటిష్ ప్రభుత్వానికి సమర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జనాభాకు తగినంత జనం ప్రాతినిధ్యం వర్గాల్లో మేమే పోటీలో ఉండటం ఐఏఎస్ ఐపీఎస్ కోర్టులను అడ్వకేట్స్ లాంటివి ముఖ్య మంత్రి ప్రధాన మంత్రి లాంటి పదవులు ఇలాంటివి అన్ని కలిపి అవార్డు ఫ రూపంలో అమలు చేయండి అంటూ రేడియోలో ప్రకటించాడు. ఈ ప్రకటన విన్న గాంధీ వీరి బ్రతుకులను మళ్ళీ చీకట్లో నెట్టడానికి ఎర్రవాడ జైల్లో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడు. ఆ తరువాత గాంధీ అంబేద్కర్ మధ్య పూనా కూడా ఈ అవకాశాలన్నీ వెనకకు వెళ్లాయి. ఆ ఉడంబడికి మీద సంతకం చేస్తూ అంబేద్కర్ నా మరణ శాసనం పై సంతకం పెడుతున్నాను లేదా బలవంతంగా గాంధీ ప్రాణాల కోసం పెట్టిస్తున్నారు అంటూ చేర్చుకుంటూ వెనుతిరిగాడు ఇలా ఎన్నో రకాలుగా ఒక దేశానికి అతడు చేసిన సేవలు మరువలేని కావున రానున్న రోజుల్లో కుల మత భేదాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను , వర్ధంతి కార్యక్రమం కానీ ఘనంగా నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రొండ రాజు ఎంపీటీసీ 1

జాలిగాపు వనమాల ఎంపీటీసీ2

బొడ్డు శోభా సోమయ్య ఎంపీటీసీ 3,

ఎండి జూబెధలాల్ జెడ్ పి కో అప్షన్

సభ్యులు , కూనూరు రాజు మాజీ సర్పంచ్ ,గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాగవెల్లి యుగేందర్ బిజెపి జిల్లా నాయకులు,చట్ల రాజు గౌడ్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు, రావుల వెంకటరెడ్డి మాజీ ఉపసర్పంచ్ , గురజాల విరాన్న బీజేపీ పార్టీ జిల్లా నాయకులు ,

విగ్రహాల కమిటీ కోశాధికారులు నిమ్మ సుదర్శన్ రెడ్డి ,కొలిపాక రమేష్, బొడ్డు ప్రదీప్ కుమార్ ,

బొడ్డు రమణాకర్ టిఆర్ఎస్ మండల నాయకులు , బొడ్డు రవీందర్,బొడ్డు ప్రణయ్,బొడ్డు అశోక్ టీఆర్ఎస్ నాయకులు,

ఎండి లాల్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కొట్టే ప్రభాకర్ సిపిఐ జిల్లా నాయకులు , కొలిపక రవీందర్ టిఆర్ఎస్ నాయకులు, దార పేతురు స్టోన్ సొసైటీ మాజీ డైరెక్టర్ బొక్క దాయకర్ గాజ శ్యాంసుందర్, బచ్చా శివప్రసాద్ రెడ్డి, ఎరుకొండ సంబరాజు,ఆరురి జయకృష్ణ

కొట్టే కళ్యాణ్ మాదిగ ఎమ్మార్పీఎస్

మండల నాయకులు

కొట్టే శివ మాదిగ ఎమ్మార్పీఎస్

మండల నాయకులు

పుట్ట దేవరాజు మాదిగ ఎమ్మార్పీఎస్

మండల నాయకులు

మాచర్ల బాబు వీహెచ్పీఎస్ మండల నాయకులు

చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్

గ్రామ శాఖ అధ్యక్షులు

తదితరులు పాల్గొన్నారు.

# తలకోన ప్రాజెక్టు నిర్మాణ సాదనే లక్ష్యం.

**- వృదాగా పోతున్న నీరును నిలపెడదాం - రాబోయే నీటి కరువు ను ఎదుర్కోందాం.**

**- తలకోన నీటి సాదన కమిటీ.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రవారి పాళెం, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి):తలకోన నీటి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చింతగుంట పంచాయతీ పసుపులేటి వారి పల్లి లో రైతుల సమావేశం జరిగింది .ఈ సమావేశంలో చిన్న గొట్టిగల్లు, యర్రావారి పాళెం మండలాల రైతులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్నటువంటి ఈ ప్రాంత రైతులకు కృష్ణ ,గోదావరి జలాల వచ్చే పరిస్థితి లేదని కేవలం తలకోన కొండల్లో పడినటువంటి వర్షం నీరే ఆధారమని గత నాలుగు సంవత్సరాలుగా తలకోననీటి సాధన కమిటీ పేరిట కృషి చేస్తున్నామని ఆ కృషిలో భాగంగా అనేకమంది అధికారులకు, ఎమ్మెల్యేలకు రాజకీయ పార్టీలకు వినతి పత్రాలు సమర్పించినా పురోగతి మాత్రం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అన్ని రాజకీయ పార్టీల నాయకుల ను కలిసి వినతి పత్రాలు సమర్పించామని అన్ని పార్టీల వాళ్లు ఖచ్చితంగా ఈ ప్రతిపాదనను ప్రభుత్వంతో ఆలోచించి తలకోన కొండల్లో పడే వర్షపు నీరు అన్ని ప్రాంతాల చెరువులు నింపే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే రైతులందరూ ఈ అంశంపై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సిద్దేశ్వర రైతు సంఘం కార్యదర్శి చిట్టిబాబు నాయుడు మాట్లాడుతూ తరాల నుండి తలకోన కొండల్లో పడిన వర్షం నీరు ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడకుండా మొత్తం నీరంతా కడప జిల్లాకు వెళ్లిపోవడం ఇక్కడ ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవడమే కాకుండా వలసల బాట పడుతున్నారని అందుకోసమే తలకోన కోననీటి సాధన కమిటీ ప్రతిపాదిస్తున్న ప్రతిపాదనకు శ్రీ సిద్ధేశ్వర రైతు సంఘం ప్రత్యక్షంగా కలసి కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మాస్ ఆర్గనైజేషన్ నాయకులు రామ్మోహన్, సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధికి ఏర్పాటైనటువంటి ఈ సంఘము ద్వారా ఎంతో కృషి చేశామని ఎంత చేసినా వ్యవసాయ రంగం కుదేలు అయిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అందుకోసం తలకోన నీటి సాదన కమిటీ తలపెట్టిన ఈ తలకోన నీటి ప్రాజెక్టు సాధించేందుకు కలసి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తలకోన నీటి సాధన కమిటీ గౌరవ అధ్యక్షుడు కే కుమార్ రెడ్డి మాట్లాడుతూ యర్రావారి పాళెం మండలంలోని అన్ని గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ కమిటీలు, పంచాయతీ కమిటీ, మండల కమిటీ లుగా ఏర్పడి రాబోయే భవిష్యత్తులో తప్పకుండా ఈ ప్రాజెక్టును సాధించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూరపర్తి వారి పల్లి పంచాయతీ సర్పంచ్ రమణారెడ్డి మాట్లాడుతూ మా కళ్ళ ముందే గాజలేరు ద్వారా నీరంతా తరలిపోతున్న ఆ ఏటికి అనుబంధంగా ఉన్న మడి చెరువుకు నీళ్ల రాక చెక్ డ్యాం తెగిపోయి దశాబ్దా%శీ% గడుస్తున్న పట్టించుకునే నాధుడు లేక రైతాంగం బజారున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజగోపాల్, నాగభూషణం లోకనాథం,రఘునాథరెడ్డి, క్రిష్ణమూర్తి, శంకర్,రెడ్డిశేకర్, తలకోన నీటి సాధన కమిటీ నాయకులు పాటూరి రెడ్డప్ప ,చిన్నగొట్టిగల్లు మండల నాయకులు ఆర్ సహదేవయ్య, రెడ్డి ప్రసాద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ అంటే కొందరివాడు కాదు - అందరివాడు

**మంగళ కుంట పల్లి గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు...**



అచ్చంపేట 2024 ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల పరిధిలోని మంగళ కుంట పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రొడ్డ శేఖర్ అంబేద్కర్ సంఘం సభ్యులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రొడ్డ శేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చూడాలని అదేవిధంగా రాజ్యాంగం లో ఉన్నటువంటి హక్కులను ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొడ్డ రామస్వామి, రొడ్డ పరుశరాములు, బోయిని మల్లయ్య, రొడ్డ వసంత్, రొడ్డ జైపాల్,దండు సుబ్బయ్య, రొడ్డ సాలయ్య, రొడ్డ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ గూటికి చేరుతున్న వైసీపీ నేతలు.

**- చెవిరెడ్డి కుటుంబ పెత్తందారీతనం నచ్చకే పార్టీకి గుడ్ బై.**



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్14(వుదయం ప్రతినిధి) :నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు వరుసగా షాక్'లు ఇస్తున్నారు. తాజాగా పాకాల మండలం, ఇరంగారిపల్లె వైసిపి ఎంపీటీసీ పి.కస్తూరి, ఆమె వర్గీయులు పి.మోహన్, డి.వెంకటేసులు, డి.గోవిందు, డి.మురగయ్య, జగన్నాథం, యోగేష్ మరి కొందరు చెవిరెడ్డి కుటుంబ పెత్తందారీతనం నచ్చకే పార్టీకి గుడ్ బై చెప్పినట్లు తెలిపారు. ఆదివారం చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం అరాచకాలు భరించలేక ఇన్నాళ్లు అవస్థలు పడ్డామని అందుకే వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లగా వైసీపీ పాలనలో ఎప్పుడు లేని దౌర్జన్యాలు దాష్టికాలు చూసామని ఇక తమ పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని అందుకోనవే వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పులివర్తి నాని గెలుపు ఖాయమని మెజారిటీ కోసం కృషి చేస్తామని తెలిపారు.

పాకాల లో........

మండలలో చెన్నుగారి పల్లి పంచాయతీ కి చెందిన వై సి పి పార్టీ నాయకులు శ్రీ రాములు రెడ్డి, బాలాజమ్మ, కిరణ్ కుమార్ ఆచారి, గిరి యాదవ్, రాజగోపాల్ రెడ్డి, మదమ్మ, ఉమా, పెరుమాళ్ రెడ్డి, సాయి, ఉదయ్ కిరణ్, లు వై సి పి ని వీడి టి డి పి లో చేరారు, చంద్ర గిరి నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులి వర్తినాని సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పసుపు కండువాలు కప్పి సాదరంగ పార్టీ లో కి ఆహ్వానం పలికారు. ఆత్మాభిమానం చంపుకుని వై సి పి లో ఉండలేక పార్టీ వీడినట్టు వారు తెలిపారు. పులి వర్తి నాని కుటుంబ సభ్యులు పోరాటం టి డి పి సిద్ధాంతం నచ్చి పార్టీ లో చేశామన్నారు. పులి వర్తి నాని కి ఘన విజయం సాధించేందు కు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



మెదక్, ( 2024 ఏప్రిల్ 14 వుదయం ప్రతినిధి ) : రైతులు అహర్నిశలు కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిలా నిలిచేలా కొనుగోలు కేంద్రం అధికారులు, మండల అగ్రికల్చర్ అధికారులు, మిల్లర్ల సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచవరం ప్యాక్స్ కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని గ్రేడ్ ఏ రకానికి రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183 మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు. కొనుగోలు కేంద్రం లో బుక్స్ నిర్వహణ, తేమ శాతం చూడటం , గన్నిస్ బ్యాగులు, ధాన్యం కేంద్రాల్లో ఉండాలిసిన వసతుల పైన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలను ఇచ్చారు.

అలాగే ధాన్యం తెచ్చే రైతులు పాటించాలిసిన అంశాల పైన అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు కనీస మద్దతు ధరకే కొనుగోలు చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసి, రవాణాలో ఇబ్బందులు కలుగకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతులకు భరోసా కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అధికారులు కొనుగోలు కేంద్రాల సమస్యల సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలుసుకొని చర్యలు చేపడుతున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి తేమశాతం చూసిన తర్వాత రవాణా సౌకర్యం ద్వారా మిల్లర్లకు పంపినప్పుడు అటువంటి ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. తేమ శాతం కరెక్ట్ గా ఉన్న ధాన్యానికి తరగు తీసేయకుండా కొనాలని, రైతులు పండించిన దాన్యం విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం విషయంలో మిల్లర్ల విషయంలో, రవాణా పరమైన విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రైతులను వెన్ను తట్టి ప్రోత్సహిస్తు వారు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కోసం అనేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతుందని, మిల్లర్లు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి కరుణ, సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 14( వుదయం ప్రతినిధిపట్టణానికి సమీపంలో గల వల్లంపల్లి రోడ్ లోగల శభరి పీఠం సన్నిధానంలో ఆదివారం హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను భక్తి శ్రద్దలతో శరణఘోషలతో భజన సంకీర్తనలతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయక అయ్యప్ప సుబ్రహ్మణ్యం స్వామి వార్ల చిత్ర పటలకు 18మెట్ల పై జ్యోతులను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తి విగ్రహానికి పంచామృతాభిషేకం పుష్పాభిషేకం నైవేద్యం మహా మంగళ హారతి భక్తులకు గడ్డం మల్లేష్ మేస్త్రి పొలంబర్ శ్రీనివాస్ రెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పి అఖిల భారత అయ్యాప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమాయ్య, పోషల్ నారాయణ, బాబు మేస్త్రి, కిషోర్ గౌడ్ ,బట్టి తిప్పన్న, రవికిరణ్, శివరాజ్, వడ్డే శ్రీనివాస్ ,భీమప్ప ,కేశవులు , బోయ మల్లేష్ యాదగిరి అంజి ,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న- ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)తల్లిదండ్రులను కోల్పోయి నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న ఆ చిన్నారికి అన్నీ తానై అండగా నిలిచారు ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఐత యకయ్య 11 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా.. తల్లి కొమరమ్మ మూడు నెలల క్రితం మృత్యువాత పడడంతో రేణుక అనాధగా మారింది. పూరి గుడిసెలో నివాసం ఉంటూ చిన్న వయసులోనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే చిన్నారి విషాద గాధను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి చిన్నారి ఉండేందుకు రెండు లక్షల రూపాయల నిధులతో ఇల్లు, బాత్రూం నిర్మించి అంబేద్కర్ జయంతి సందర్భంగా గృహప్రవేశం చేశారు. చిన్నారి సంరక్షణ సహా ఆమె చదువుకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచినశ్రీనివాసరెడ్డి ఈ చిన్నారి రేణుకను ఆదుకోవడం పట్లపలువురుప్రశంసలవర్షంకురిపించారు. ఈకార్యక్రమంలోలెతాకుల మధుకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గబ్బెటబాబు, ఉల్లెంగల నరసయ్య, సుధాకర్ రెడ్డి, సంధి అమ్మి రెడ్డి, దళితరత్న అయిత యాకయ్య,గాడిపెల్లి యాకయ్య ,వారి బంధువులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం...



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) విషు పండుగ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురు స్వామి నూతన అధ్యక్షులుగా అంబటి శ్రీనివాస్ గురు స్వామి అనుబంధ కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత సభ్యులు గురుస్వాములు భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 14( వుదయం సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను ఆదివారం ఎస్పీ యోగేష్ గౌతం పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి సోమవారం రానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి రౌండ్ సర్కిల్లో భారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి, విఐపి గ్యాలరి, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, బ్యారికెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు, పార్కింగ్ బందోబస్తు, విఐపి కాన్వాయ్ కు బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ విషయాలపై పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు ఇచ్చారు .ఎస్పీతో పాటు డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ మున్సిపల్ కౌన్సిలర్ సలీంలతోపాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్ : యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి



మెదక్, ( 2024 ఏప్రిల్ 14 వుదయం ప్రతినిధి ) : రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామం లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని గ్రామ యువకులకు యువ నేత శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ౮౦ సంవత్సరాలు దాటిన వృద్ధురాలుకు ప్రభుత్వ బీపీ మందులు పంపిణీ చేసిన : ఎన్సిడి కోఆర్డినేటర్స్



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రాంనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న రాఘవేంద్ర కాలనీ నందు నివాసముంటున్న హమీదాభి 90 సంవత్సరాలు గల వృద్ధురాలకు ప్రైవేట్ లో డబ్బులు పెట్టి కొని వాడుతున్న మందులను ఆపి ఎన్సిడి కి సంబంధించిన ప్రభుత్వ మందులు (తెల్మీసర్టన్.. 40 ఎమ్ జి) మందులను వాడాలని అర్బన్ హెల్త్ సెంటర్ హనుమంతు, ఆశా కార్యకర్తను పిలిపించి నెలకు సంబంధించిన మందులను జిల్లా ప్రోగ్రాం కోఆర్దినేటర్ ద్వారా అమిదాబికి పంపిణీ చేశారు. నెల నెల ఇంటి దగ్గరనే పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని జిల్లా ప్రోగ్రాం కోఆర్దినేటర్స్ తెలిపారు. ప్రతి ఇంట్లో ప్రైవేట్ మందు వాడుతున్న బీపీ షుగర్ మందులను చూసి మన గవర్నమెంట్ లో ఉన్నట్లయితే అవి పంపిణీ చేయాలని మోటివేషన్ చేయాలని తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి ),అణగారిన వర్గాల ఆత్మాభిమాన ఆశజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీ యాదవ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైన గమ్యాన్ని చేరుకోగలమనే తాత్వికతకు అంబేద్కర్ జీవితం నిదర్శనం అన్నారు. వారి కృషితోనే అణగారిన వర్గాల అభివృద్ధి జరిగిందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జై భీం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ప్రపంచ విజేతగా నిలిచారు అంబెడ్కర్



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) చదువుకోవడం వల్లనే అంబేద్కర్ ప్రపంచ విజేతగా నిలిచారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హాలులో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరయిన జడ్జి మాట్లాడుతూ దేశంలోని ప్రతి వ్యవస్థ రాజ్యాంగానికి లోబడి పనిచేస్తుందని అన్నారు. భారత దేశ నిర్మాణానికి రాజ్యాంగం పునాది లాంటిది అని అన్నారు. దేశ న్యాయవ్యవస్థ రాజ్యాంగ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తుందని జడ్జి తెలిపారు. ప్రతీ పౌరుడు రాజ్యాంగం కల్పించినటువంటి ప్రాథమిక హక్కులను గురించి అవగాహన కలిగి వుండాలని, అదేవిధంగా పౌరులు తమ యొక్క ప్రాథమిక విధులను కూడా తెలుసుకొని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పోక్సో కోర్టు పి. పి. విష్ణువర్ధన్ రావు, శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రియాంక, సుధారాణి, ఎస్సై సంధ్యారాణి, తెలంగాణ బి సి సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని, విద్యావంతుల వేదిక నాయకులు రాదండి దేవేందర్, బుద్దిస్టు సొసైటీ అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కోల శ్యామ్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు ముద్దమల్ల భార్గవ్, పి.ఆర్.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, మాల మహానాడు నాయకులు జోగుల సమ్మయ్య, ప్రజాసంఘాల నాయకులు గట్ల రాజన్న, నక్క తిరుపతి, ఎంప్లాయిస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు బౌత్ విజయ్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, పొలిసు సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి వాడు అంబేద్కర్"

**అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్‌లి అంబేద్కర్ గురించి మాట్లాడుకోవడం అనేది మన అదృష్టం తో పాటు అది ఆయన గొప్పతనంలి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**





నకిరేకల్ టౌన్ ఏప్రిల్ 14 (వుదయం విలేకరి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న వారి విగ్రహం వద్ద ఘనమైన నివాళు లర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం . ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటువడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచాడని ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే వేముల అన్నారు. ఈ కార్యక్రమంలో. బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మెనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, ఎంపీపీ బాచుపల్లి గంగాధర్ రావు మండల ప్రజాప్రతినిదులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మంచిర్యాల ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): చెన్నూరు పట్టణం లొ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ .బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది .ఈ కార్యమంలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తగరం వెంకటి, ప్రధాన కార్యదర్శి మేకల రామస్వామి,సభ్యులు మేకల సరోజ,తగరం సత్యం ,చకునరపు మల్లేష్ తగరం శంకర్, దొబ్బల శంకర్ పాలొగొన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కొత్తగూడ ఏప్రిల్ 14(వూదయం ప్రతినిధి ):రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 133 వ జయంతినీ పురస్కరించుకొని తుడుందెబ్బ, ఎమ్మార్పిస్, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్,కాంగ్రెస్, బి ఆర్ ఎస్,టీయూడబ్ల్యూ జె (ఐ జె యూ ),టీ యూ డబ్ల్యూ జె 143,దళిత ప్రజా సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతినీ ఉద్దేశించి పలువురు పాల్గొని ప్రసంగించారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వర్ధంతి.

**ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు, ఎంపీపీ వేములపల్లి.**



ఖానాపురం ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసరి రమేష్ తండ్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త దాసరి బిక్షం ప్రథమ వర్ధంతికి ఉమ్మడి జిల్లా ఓడిసీఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావులు హాజరై మృతిని చిత్రపటానికి పూలమాలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సిపియం పార్టీ నాయకుడు కందికట్ల వీరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, నాయకులు రామసహాయం ఉపేందర్ రెడ్డి, బోడ పూలునాయక్, మర్రి రామస్వామి, బూస అశోక్ యాదవ్, ఎస్కే మౌలానా, గొర్రె రవి, కుందన పెల్లి సుధాకర్, నెలమరి నాగరాజు, భాషబోయిన చంద్రయ్య, తోటకూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్



మంచిర్యాల ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): మందమర్రి, రామకృష్ణపూర్ చెన్నూరు పట్టణాల్లో ఆదివారం జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో కుల వివక్షను రూపుమాపి దళితులు, పేదల అభ్యున్నతి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లొ మాజీ ఎమ్మెల్సి పురాణం సతీష్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పలువురు నాయకులు పాలొగొన్నారు

## ఎన్ఎంసి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి ),భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్యాలయం ప్రాంగనంలో డాక్టర్ బి అర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి నివాళులర్పించారు. అనంతరం ఎన్ఎంసి ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తో కలిసి రాజీవ్ గాంధీనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారత రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలలోని అసమానతలను రూపుమాపి, భారతీయ సమాజాన్ని తీర్చిదిద్దిన ఆధునిక సమాజ నిర్మాతల్లో అంబేద్కర్ అగ్రగణ్యులని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, నాయకులు మేడా శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం యువత పోరాడాలి...

**: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి**





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్, కొంపల్లి మునిసిపాలిటీ, జీడిమెట్ల డివిజన్, కుత్బుల్లాపూర్ డివిజన్లలో అంబేద్కర్ జయంతి సందర్భంగా టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కుత్బుల్లాపూర్ కో-ఆర్డినేటర్, టీపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని, ప్రమాదంలో పడుతున్న రాజ్యాంగాన్ని కాపాడి దేశ సమగ్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, దుండిగల్ మునిసిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కత్తుల రవిని సన్మానించిన సమాజ సేవకుడుపగడాల సైదులు



తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి ) అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సమాజ సేవకుడు, బడుగు బలహీన వర్గాల నేత పగడాల సైదులు యాదవ్ ఆదివారం నాడు తన నివాసంలో ఉద్యమకారుడు కత్తుల రవి డాక్టరేటు తీసుకొని ఆయన ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయన ను ఘనంగా శాలువా తో సత్కరించారు. సన్మాన అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులు, విధులు ఆయన ఆశయాలను అనుసరించాలని అన్నారు.

# ప్రపంచ మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

-ఘనంగా డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు
-అంబేత్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి
-ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్





ధర్మపురి ఏప్రిల్ 14(ప్రుదయం విలేకరి):ప్రపంచ మేధావి,బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని,అంబేత్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలనీ ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో అంబేత్కర్ 133 వ జయంతి పురస్కరించు కుని అంబేత్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం,అభివృద్ధి, సమానత్వాన్ని కోరుకున్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించ డమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన సమర యోధుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బి.ఆర్ అంబేద్కర్ విద్య ద్వారానే వెనుకబాటుతనం సమసిపోతుం దని బలంగా నమ్మారని, అందుకే ఆయన ఆ కాలంలోనే అనేక డిగ్రీలు సంపాదించి, గొప్ప విద్యావంతుడు కాగలిగారన్నారు. అందువల్లే ఆయనకు రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలు అప్పగించారని, అంబేత్కర్ స్ఫూర్తి తోనే రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.ధర్మపురిలో అంబేత్కర్ సంఘం భవనాన్ని, స్టడి సర్కిల్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, దళిత సంఘాల సీనియర్ నాయకులు పారిపెల్లి రాజమల్లయ్య, అరికిల్ల.సతీష్, చందోలి .శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ ఎంపీపీ చిట్టిబాబు,జడ్పిటిసి బత్తిని అరుణ,బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్,వైస్ ఎంపిపి మహిపాల్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు రాందెని మొగిలి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్,జక్కు రవీందర్, వోజ్జల లక్ష్మణ్,ఆశెట్టి శ్రీనివాస్, సుముక్,గడ్డం.భాస్కర్ రెడ్డి, పోచయ్య,యువత నాయకులు, కార్యకర్తలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ లో ఘనంగా అంబేద్కర్ 133 జయంతి వేడుకలు

-పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి





రామకృష్ణాపూర్,ఏప్రిల్ 14(ప్రుదయం ప్రతినిధి) క్యాతన్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్133వ జయంతి వేడుకలను చెన్నూరు ఏంఎల్ఏ వివేక్ వెంకటస్వామి,మాజీ ఏంఎల్ఏ నల్లాల ఓదెలు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారాంతపు సంతలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మిత్రుని జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు







రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14(ప్రుదయం ప్రతినిధి) క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామాలయం ఏరియాలో అంబాల రాము జ్ఞాపకార్థంగా అడ్వకేట్ రాజలింగు మోతే,ఆవుల రమేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదింటి ఆడపడుచులకు పుస్తెలు, మట్టెలతోపాటు 100 మందికి భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేసవి నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చల్లని మంచినీటి సౌకర్యం కల్పించామని, ప్రజలు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపతి రాజయ్య, శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, క్యాతనపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,పుల్లూరి కళ్యాణ్, సురేష్, పలిగిరి కనకరాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సిపిఐ నాయకులు రామడుగు లక్ష్మణ్,మిట్టపల్లి శ్రీను,స్థానిక రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ ఆకుల రామ్మోహన్ , నెల్లి సదయ్య, కటుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వెన్నమనేని రవీంద్ర రావు...



మర్రిగూడ, ఏప్రిల్ 14, (ప్రుదయం ప్రతినిధి ): మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెన్నమనేని రవీందర్రావును మర్రిగూడ నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆదివారం నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రవీందర్రావు గతంలో యువజన కాంగ్రెస్ నాయకునిగా, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు గత కొన్ని సంవత్సరాలు పని చేశారు. వెన్నమనేని రవీందర్రావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తున్నందుకు గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిందని, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని ఆయన తెలిపారు. తన నియమాకానికి సహకరించినటువంటి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ఆయన నియామకం పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాందాస్ శ్రీనివాస్, మేతరి యాదయ్య, బాలయ్య సత్యంరెడ్డి, మాధవన్ శ్రీనివాస్, పాక నగేష్, శంకర్ తదితరులు ఉన్నారు

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

-రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14(ప్రుదయం ప్రతినిధి) క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రెండో వార్డు జ్యోతినగర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జెండాను ఎస్ఐ రాజశేఖర్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగం రాసిన ప్రపంచం గర్వించదగిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని అన్నారు.చాలామంది అంబేద్కర్ కొన్ని వర్గాలకే పరిమితమని అంటారు కానీ అన్ని వర్గాల ప్రజలకు కావలసిన మేధావి అని ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు మన పరిపాలన సాగుతుందని అన్నారు.అంబేద్కర్ చదివిన చదువులు తీసుకున్న డాక్టరేట్లు ఇప్పటికీ ఎవరు తీసుకోలేదని చదువుతోనే మన భవిష్యత్తు మారుతుందని ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని ప్రపంచ మేధావిగా ఎదిగారని అన్నారు.అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకొని నేటి యువత బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పంట రకం పై క్షేత్ర ప్రదర్శన -హర్షం వ్యక్తం చేసిన రైతులు



ధర్మపురి ఏప్రిల్ 14(ప్రుదయం విలేకరి):మండలంలోని దోనూర్ గ్రామంలో జీనేక్స్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వ ర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకం పంట పై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది. దీనినీ రైతులు పెద్ద ఎత్తున వచ్చి సందర్శించి మేలు రకం అని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. చిట్టి పొట్టి సన్న రకం అధిక దిగుబడు లు,రోగాలను తట్టుకుం టుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధు లు టీస్ఎం రాజశేఖర్,ఫీల్డ్ స్టాఫ్ శివ ,కరుణాకర్,డిస్ట్రిబ్యూటర్ శ్రీ సత్యనారాయణ ఫెరిలైజర్స్ , శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ,, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేయాలి

-టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.చక్రపాణి.



బెల్లంపల్లి, ఎప్రిల్14 ((ప్రుదయం ప్రతినిధి)ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ,, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి సభ్యుడు కృషి చేయాలనిటీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.చక్రపాణి కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బెల్లంపల్లిలోని జన విజ్ఞాన వేదిక ఆఫీస్ వద్ద టీఎస్ యుటిఎఫ్ బెల్లంపల్లి డివిజన్ లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు జి ప్రకాష్ పతకావిష్కరణ చేసి నాయకులకు కార్యకర్తలకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చక్రపాణి మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలవిధానాలు ఉపాధ్యాయ ప్రజా వ్యతిరేక విధానాలు ఉన్నట్లయితే వెంటనే ఖండిస్తూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అనేక పోరాటాలు చేసి సమస్య పరిష్కారంలో అగ్రగామి సంఘంగా ఉందని తెలియజేశారు. అలాగే ఐక్య ఉద్యమాలకు ప్రాధాన్యతనిస్తూ కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న సంఘం టీఎస్ యుటిఎఫ్. ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘముగా కరోనా సమయంలో పెద కుటుంబాలకు, వరద బాధితులకు సహాయం,, మరియు అనేకమంది ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయాన్ని అందించడంలోనూ విరాళాలు సేకరించి అనేక సామాజిక సహాయ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ప్రజలతో. సమాజంతో మమేకం అవుతున్నా గొప్ప సంఘం అని తెలియజేశారు ప్రభుత్వాలు ఎన్ని మారినా టీఎస్ యూటీఎఫ్ ఎప్పుడు కూడా ఉపాధ్యాయుల పక్షమేనని కాబట్టే సంఘం ఉపాధ్యాయులకు నమ్మకాన్నిస్తూ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు. అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ అనే నినాదంతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ప్రతి యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటూనే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కృషి చేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు భబిత, దేవదాస్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రవికుమార్ వివిధ మండల బాధ్యులు రమేష్ ,చక్రవర్తి, నాగరాజు ,సతీష్, స్వర్ణలత, సునీత , సుజాత, సునంద దేవి తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



బెల్లంపల్లి, ఎప్రిల్14 (ప్రుదయం ప్రతినిధి) అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని ఆదివారం సీజ్ చేసినట్లు తాండూర్ ఎస్సై జగదీష్ గౌడ్ తెలిపారు. ఎటువంటి అనుమతులు బిల్లులు లేకుండా రవీందర్ కు చెందిన లారీలో ఇసుకను రెబ్బెన నుంచి మంచిర్యాల తరలిస్తుండగా తాండూర్ మండలంలోని బోయపల్లి వద్ద పోలీసులు లారీని స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు.

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

### మైనర్ పిల్లలకు లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వకూడదు

### తల్లిదండ్రులకు సూచించిన కాజీపేట ఏసిపి పుప్పాల తిరుమల్

కమలాపూర్ ఏప్రిల్ 14 (ప్రుదయం ప్రతినిధి) కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట మడికొండ ధర్మసాగర్ హాసనపర్తి కమలాపూర్ ఎల్కతుర్తి ముల్కనూర్ వంగర మరియు వేలేరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని కొందరు యువకులు మోటార్ సైకిల్ రేసింగ్ లు పెట్టుకుంటూ రోడ్లపై ఇతరులకు అసౌకర్యం కలిగే విధంగా అతి వేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారని అదేవిధంగా బండ్ల సైలెన్సర్లు మారుస్తూ సౌండ్ పొల్యూషన్ చేస్తూ వృద్ధులకు చిన్న పిల్లలకు అనారోగ్యం ఉన్నవారికి అసౌకర్యం కలిగిస్తున్నారని రోడ్లపై ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఏసిపి పుప్పాల తిరుమల్ హెచ్చరించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ పిల్లలకు బండ్లు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రోడ్లపై ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే మోటార్ వాహన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని కాజీపేట ఏసిపి ఆదేశాల మేరకు కమలాపూర్ మండల ప్రజలకు సీఐ హరికృష్ణ తెలియజేశారు

# కాసిపేట మండలం లో బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

కాసిపేట ఏప్రిల్ 14 (ప్రుదయం విలేకరి) మండలంలో అంబేద్కరుడికి ఘననివాళులు కుల,మత,వర్గాలకు అతీతంగా రాజ్యాంగం ద్వార అందరికి హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అదివారం మండలంలోని అయా కేంద్రాలలో ఘనంగా జరుపుకున్నారు

కాసిపేట మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంక్షేమ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు జాడి పోశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్, సింగిల్ విండో చైర్మన్ భుక్య నీల, అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకుల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం జాడి పోశం పంచశీల జెండాను ఎగరవేశారు. అంబేద్కర్ సంక్షేమ సంఘం కోర్ కమిటీ ఇన్చార్జి బన్నా లక్ష్మణ్ దాస్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ దేశానికి చేసిన సేవల గురించి అంబేద్కర్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జాడిపోశం, ప్రధాన కార్యదర్శి రామిళ్ళ కిష్టయ్య, సలహాదారులు దాగం మల్లేష్, మద్దినేని చిన్న భీమయ్య, పల్లె మల్లయ్య, లంక లక్ష్మణ్,దాసరి రాజం ఎస్టీ సెల్ ఇంచార్జ్ కొమ్ముల బాపు, దేవపూర్ సంఘం నాయకులు గసికంటి మల్లేష్, కంపెల్లి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యుడు సిరాజ్




ఖాన్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బోజ్జన్న ఆధ్వర్యంలో డా. అంబేద్కర్ 133 వ జయంతి వేడుకల సందర్భంగా అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కోమటి చేను లో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా కృషి చేయాలని, యువకులు యువజన సంఘంగా ఏర్పడి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని మాజీ సహకార సంఘం చైర్మన్ పుస్కూరి వంశీ కృష్ణారావు, అన్నారు. మండలంలోని కోమటి చేను బస్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామాటెంకి వాసుదేవ్ అధ్యక్షతన నిర్వహించారు. అంబేద్కర్ వాదుల నడుమ, డీజే సాంస్కృతి నృత్యాల నడుమ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమగుడెం గ్రౌండ్ లో వాకర్స్,క్రీడాకారుల ఆధ్వర్యంలో అంబెద్కర్ 133 వ జయంతి సందర్భంగా అంబెద్కర్,జ్యోతిరావు పూలే,రాంజీ గోండు,భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి స్మరించుకున్నారు

ఈ సందర్భంగా వేముల కృష్ణ మాట్లాడుతూ యువత,దేశ ప్రజలు అంబెద్కర్ నడిచిన బాటలో నడిచి,విద్య,విజ్ఞానం పెంపొందించుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది అని ప్రపంచంలోనే చాలగొప్ప విద్యవేత్తగా,సామాజిక ఉద్యమకారుడిగా,సమానత్వాన్ని పంచాలని దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన అంబేద్కర్ ఆశ సాధనలో భాగంగా అందరు అంబేద్కర్ కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి మత,కుల రాజకీయలు చేసే వారి కుట్రల ను త్రిప్పికొట్టాలి అని.ప్రజలు విజ్ఞానంతో ఆలోచిస్తూ,గొప్ప గొప్ప విద్యలను అనుసరిస్తూ, చైతన్య వంతులు కావాలని దానికి స్ఫూర్తిగా అంబేద్కర్ ,భగత్ సింగ్

,సుఖ్ దేవ్,రాజగురు,రాంజీ గోండు, మహాత్మ జ్యోతి రావు పూలే వంటి వారిని తీసుకొని మహానీయులు నడిచిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు . కొండాపూర్ యాప వద్ద అన్ని కులసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా పెంద్రం హన్మంతు తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కుర్సేంగ తిరుపతి తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి, సుదకర్ రెడ్డి, రాజగౌడ్, బందెల వెంకన్న, చారి, మహంకాళి, లక్ష్మణ్, రవి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు దేవాపూర్ గ్రామంలో స్థానిక నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన గొప్ప నేత , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్: జయంతి వేడుకల్లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్.



కరీంనగర్, ఏప్రిల్14(వుదయం ప్రతినిధి ): భారతదేశ చరిత్రలో సురేష్మరణీయంగా నిలిచిపోయిన గొప్ప రాజకీయ నేత , ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కరీంనగర్ పట్టణం కోర్టు చౌరస్తాలో , పార్లమెంట్ కార్యాలయంలోజరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో బండి సంజయ్ కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దేశంలోని దళితుల ఆర్థిక , సామాజిక సాధికారత కోసం, కుల వివక్ష , అంటరానితనం నిర్మూలన కోసం , బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను , ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు. అంబేద్కర్ఆకాంక్షలు,ఆశయాలనుగుణంగా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా వపండ్లు పంపిణీ చేసిన అనిల్ కుమార్

- పీడిత అణగారిన వర్గాల అభివృద్ధికి మూలస్థంబం డాక్టర్ బిఆర్ అంబేద్కర్.

ఏ.కే. ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్



సాగర్ నియోజకవర్గం ఎప్రియల్ 14 (వుదయం ప్రతినిధి ) హాలియా పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బస్టాండ్ దగ్గర డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన, ఏ. కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందకోట్ల భారతీయుల ఆశల కిరణం,తాడిత పీడిత అణగారిన వర్గాల అభివృద్ధికి మూలస్థంబం ఇప్పుడు మనం అనుభవిస్తున్న హక్కులు, స్వేచ్ఛల కు కారణం డా" బి.ఆర్.అంబేద్కర్ , మానవ జాతి కి అందించిన వజ్రాయుధం భారత రాజ్యాంగం అని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు నామ లింగయ్య, మండల అధ్యక్షుడు జానయ్య,జంగాల బిక్షమయ్య, మున్నూరు కాపు సంఘం ఉప అధ్యక్షుడు తుమ్మరగొటి రమేష్, గోవింద్, పేర్ల బాలు, గుర్రం అమరేందర్ రెడ్డి,కాసారపు శ్రీను, పొట్టిపాక కళ్యాణ్,మన్నెం కోటి,శేఖర్ గౌడ్, మోకారల అనిల్,వట్టే మోహన్ రాజ్ యాదవ్, గంగుల ఆంజీ యాదవ్, విఘ్నేష్ వివిధ దళిత సంఘాల నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఎం .పి అభ్యర్థి కుందూరు రఘువీర్



సాగర్ నియోజకవర్గం ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి )హాలియా మున్సిపాలిటీ లో హనుమాన్ ఆలయంలో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా గురు స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో అయ్యప్ప భక్తులందరూ పాల్గొని కుందూరు రఘువీర్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

కార్య క్రమంలో నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రజలు సుఖశాంతులతో , ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్, అయ్యప్ప స్వాములు భక్తులు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం.

### జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్.



లక్షెట్టిపేట ఏప్రిల్ 14:( వుదయం విలేఖరి): అందరికీ ఆదర్శం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అని. జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కోర్ట్ ఆవరణలో డా బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ మాట్లాడుతూ...... న్యాయ శాస్త్ర పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయా సాధన కు క్రృషి చేయలని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానుభావుడు అని అన్నారు. భారత్ రాజ్యాంగ వ్యవస్థ ను నలు దిక్కుల చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడి కొప్పుల కిరణ్ కుమార్,ప్రదాన కార్యదర్శి నేరేళ్ళ రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ నళినికాంత్,కేతిరెడ్డి భూమారెడ్డి,కొమిరెడ్డి సత్తన్న, సత్యం, సుమన్ చక్రవర్తి, శివశంకర్,అవునూరి సత్యం,ఆర్ ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ..



నల్లగొండ, ఏప్రిల్ 14, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ అసెంబ్లీ ఇంచార్జి యల్.వి యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగ రచన ద్వారా దళిత బహుజన వర్గాల అభివృద్ధికి అనేక నిబంధనలు రాజ్యాంగం లో పొందుపరచి వారి అభివృద్ధికి కృషి చేసిన మహానుభావులని వారి ఆశయాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికి పూర్తి స్థాయిలో అమలు చేయడంలో జాప్యం చేస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆనాడు ఎన్టీఆర్ మొదలుకొని ఈనాడు చంద్రబాబు నాయుడు వరకు అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ రఫీక్, నల్గొండ పట్టణ ప్రధాన కార్యదర్శి గోగుల నాగరాజు, నాయకులు జంపాల చంద్రశేఖర్, గంగాధర్ స్వరాజ్, భూతం వెంకటయ్య, తిరుపతయ్య, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి అర్ అంబేద్కర్ కు ఘన నివాళులు...

### : కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి ),భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, రాజీవ్ గాంధీనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో డా॥ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్బంగా రాజీవ్ గాంధీ నగర్ నుండి రోడ్ నం 1 వరకు పాదయాత్ర గా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎర్రోళ్ల విష్ణు, సాయిరాజ్, మహేందర్, షకీల్, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ లోని జీడిమెట్ల విలేజ్, దూలపల్లి ప్రధాన రహదారిలో దూలపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో, కొంపల్లిలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. దూలపల్లి అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల దేవేందర్, డబ్బు కిరణ్, సీనియర్ నాయకులు బూర్గుబావి హనుమంతరావు, నరహరి, పాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు వెంకటేష్, నాయకులు బర్మా ప్రవీణ్, మల్లేష్, రాజు, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొంపల్లి లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వేడుకల్లో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, సీనియర్ నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, భూ లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 16వ డివిజన్ లో ఘనంగా బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



మేడిపల్లి ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ భీంరావు రాంజి (బి. ఆర్ )అంబేద్కర్ 133వ జయంతి వేడుకను ఆదివారం భారతీయ జనతా పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ భాజపా ఉపాధ్యక్షులు రాంపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక 16వ డివిజన్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్బంగా రాంపల్లి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ....

భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహనీయుడు బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంటరాని తనాన్ని వ్యతిరేకిస్తూ, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు.భారత రాజ్యాంగ రచయిత, అణగారిన వర్గాలలో సాంఘిక, రాజకీయ, నిత్య సమరశీలి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో భాజపా మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు నమిలికొండ అనిల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ లు మామిడి వెంకటేష్,వాసుదేవ రెడ్డి, సెక్రటరీ లు స్వరూప్, కరుణాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సుధాకర్ చారి, ఉపాధ్యక్షులు బండి. మహేష్ యాదవ్, నాయకులు ఓనం అంబధాసు, సిద్ధిరాములు, కాలనీ వాసులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మేళ్లచెరువు/ హుజూర్నగర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సై పరమేష్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షలపై పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని అందరూ అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం మనదేనని అది రచించిన ఘనత అంబేద్కర్కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ నాగభూషణ విద్యాలయం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బాసర, ఏప్రిల్ 13 ( వుదయం ప్రతినిధి) బాసర మండల కేంద్రం లోని స్థానిక శ్రీ నాగభూషణ విద్యాలయం లో ఆదివారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ గారని కొనియాడారు. అంతేగాకుండా ఈయన మన భారత రాజ్యంగ నిర్మాత అని అతని జీవితం మనందరికీ ఆదర్శ ప్రయమని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఈయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు, ఉపాద్యాయులు నరేష్, సందీప్, నవీన్, శ్రీనివాస్, కవిత, మౌనిక, అకౌంటెంట్ గంగాధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం అందుకున్న కట్కం.నరేందర్

### -అభినందించిన పుర ప్రజలు



ధర్మపురి ఏప్రిల్ 14(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణానికి చెందిన కట్కమ్. నరేందర్ రచించిన ఓ అంబేద్కర్ మీకు పోటీ ఎవ్వరు అనే పాటకు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారాన్ని అందుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాలమం డలం రాజారం ప్రాథమికొన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గా పనిచేస్తున్న కటకం నరేందర్ సామాజిక గీతాలు, జానపద గీతాల రచహితగా కళారంగానికి చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛందం సంస్థ వారిచే ఈ నెల 14 న తెలు గు సారస్వత పరిషత్ అబిడ్స్ బొగులుకుంట లో జరిగే ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్బంగా పలువురు ఉపాధ్యాయులు, సాహితి వేత్తలు,పుర ప్రజలు నరేందర్ ను అభినందించారు.

# యువకుడి పై కత్తితో దాడి పాత పగలే కారణమంటున్నస్థానికులు

కమలాపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన వెంగళ శ్రీనివాస్ %ం/శీ% సారయ్య ముదిరాజ్ కమలాపూర్ చెందిన ఫైనాన్స్ వ్యాపారి నిన్న తేదీ 13.04. 2024 శనివారం సాయంత్రం కూరగాయలకు అని మార్కెట్ కు వెళ్లి పక్కనే ఉన్న మిర్చి బజ్జి బండి వద్ద ఉండగా కమలాపూర్ గ్రామానికి చెందినటువంటి కొత్తకొండ రవి తండ్రి చేరాలు , కులం రజక, వృత్తి: ఆటో డ్రైవర్ అను వ్యక్తి పాత పగలను మనసులో పెట్టుకొని కొబ్బరి బోండాలు కొట్టే కత్తితో వెనుక నుండి వచ్చి దాడి చేయగా తీవ్ర గాయాలతో కమలాపూర్ పోలీసులను ఆశ్రయించిన వెంగళ శ్రీనివాస్ కమలాపూర్ పోలీసులు బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు

# ఘనంగా 133, వ అంబేద్కర్ జయంతి.

కోమురం భీమ్ అసిఫాబాద్, ,ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్, కొత్తగూడా, అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా, భారత రాజ్యాంగ రూపకర్త, డా, బాబాసాహెబ్ అంబేద్కర్, 133,వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు, మాట్లాడుతూ, దళిత వర్గానికి చెందిన, ఆయన తన జీవితంలో, ఎన్ని సమస్యలను ఎదురుకొన్నారని, దళితుడైన, కారణంగా, అంబేద్కర్ ను అంటరాని వాడిగా చూసే వారని ఎన్నో అవమానాలు , భరించి, ఒక గొప్ప వ్యక్తిగా ఎదిగడని అన్నారు. అనంతరం పంచశీల జెండా ,

కమిటీ ఆధ్వర్యంలో ఎగరవేయడం జరిగిందని తెలిపారు. అక్కడికి వచ్చిన , ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సంఘ, నాయకులు, మాత రామా బాయి, మహిళ మండలి, యువకులు, అంబేద్కర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.